జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 70 విశాఖపట్నం బుధవారం 01 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

# అమృత్ కలష్ యాత్ర
## ముగింపు కార్యక్రమంలో మోదీ



న్యూఢిల్లీ: సమున్నత భారతదేశాన్ని సృష్టించాలనే ఆలోచనతో భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "మేరీ మాటీ మేరా దేశ్- అమృత కలష్ యాత్ర" ముగింపు యాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి సేకరించిన మట్టిని ప్రధాని మోదీ భారత కలష్‌లో ఉంచారు. కలష్‌లోని మట్టిని ఆయన తన నుదుట తిలకంగా దిద్దుకున్నారు. దేశం నలుమూలల నుంచి సేకరించిన ఈ మట్టితో అమృత వాటికను నిర్మించనున్నారు. అమృత్ కలష్ ముగింపు వేడుకలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మేరా మాటీ మేరా దేశ్- అమృత్ కలష్ యత్ర ముగింపు కార్యక్రమం లో భాగంగా ''మేరా యువ భారత్ పోర్టల్''ను ప్రధాని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.

యువతకు పిలుపు..

అమృత్ కలస్ యాత్ర ముగింపు సందర్భంగా యువతకు మోదీ దిశానిర్దేశం చేశారు. దేశ ప్రగతి లక్ష్యాలను సాధించేందుకు యువత పూర్తి శక్తియుక్తులతో సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇది ముగింపు వేడుకే అయినప్పటికీ, కొన్ని తీర్మానాలకు ప్రారంభమని అన్నారు. 21వ శతాబ్దంలో దేశాభివృద్ధిలో 'మేరా భారత్ యువ' ఆర్గనైజేషన్ కీలక పాత్ర పోషించనుందన్నారు. అనుకున్న ప్రతి లక్ష్యాన్ని యువత కలిసికట్టుగా ఎలా సాధించగలదనే దానికి 'మేరి మాటీ మేరా దేశ్' ఒక ఉదాహరణ అని అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి పెద్దఎత్తున జనం హాజరయ్యారు. ఆయా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతం నుంచి హాజరైన ప్రతినిధులు తాము సేకరించిన మట్టిన అమృత్ కలాష్‌లో పోశారు. తన దేశం గొప్పతనం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇది ప్రతిబింబించింది. కాగా, దీనికి ముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. దేశానికి పటేల్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. జాతీయ సమైక్యత కోసం పటేల్ చూపిన నిబద్ధత నేటికీ పౌరులకు మర్గనిర్దేశం చేస్తోందని మోదీ ఎక్స్ (ట్విటర్) వేదికగా ఓ ట్వీట్ చేశారు.

## డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకంతో రజకుల కుటుంబాల్లో..
# వెలుగులు నింపుతున్న ఆల్ తెలుగు ప్రజాపార్టీ
### పార్టీ మేనిఫెస్టోలో రజక సామాజిక వర్గంలో ఉన్న ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి ఒక పథకం సృష్టి...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యం లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ "ఆల్ తెలుగు ప్రజా పార్టీ'' ప్రతీ బహుజన కులానికి ఒక అద్భుతమైన పథకంతో ఆయా కులాల అభివృద్ధికి బాటలు వేస్తుందని,తమ పార్టీ మేనిఫెస్టోలో రజక సామాజిక వర్గంలోని ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకం దోహదపడుతుందని పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంజయ్య రజక ప్రగతి బాట పథకాన్ని ప్రొఫెసర్ శ్రీనివాస్ శ్రీ గురు మూర్తి సహకారంతో రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా రజక సామాజిక వర్గం వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు.
ఈ పథకంలోని ముఖ్యమైన అంశాలు...



1 ధోబీకాన తోపాటు షెడ్,సానిటరీ ఎక్విప్మెంట్స్ తో ప్రతి ఒక్క మండలంలో ఏర్పాటు చేయబడును
2, వాషింగ్ కి సంబంధించిన అన్ని కాంటాక్ట్స్ వీరికి ప్రయారిటీలో ఇవ్వబడును
3, వాషింగ్ కి సంబంధించిన వస్తువులు తయారు చేయటానికి అనగా సోప్స్ పౌడర్స్ ఎక్స్ట్రా తయారు చేసే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కి ట్రైనింగ్ ఇచ్చి అన్ని ఏర్పాట్లు చేసి మేడిన్ ఆంధ్ర పథకం ద్వారా గవర్నమెంట్ కూడా కొనేటట్లు చేయబడును
4. లక్షల కోట్ల బ్యాంకు రుణాలు ఎగవేసి,దేశము వదిలి పారిపోయే వారికి ఇస్తున్నారు ,అందువలన ఈ సమయంలో ఈ దేశ ఉత్పత్తిలో పాలుపంచుకునే వారికి రుణాలు, కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా రూ 1000/-నుంచి 10 లక్షల రూపాయలు వరకు పావల వడ్డీతో రుణ సదుపాయం.
5.బాల సైంటిస్టులకు ప్రోత్సాహమిస్తూ ,ఒక్క సబ్జెక్టులో 80%మార్కులు కంటే ఎక్కువ వారిని ఆయా సబ్జెక్ట్స్ లో ఉన్నత స్థానాలకు ప్రమోట్ చేయడం తో పాటు ఉచిత విద్య కేజీ టు పీజీ .
6.ఉచిత వైద్య సదుపాయాలు మరియు మందులు కూడా సప్లై చేయబడును.
8. ఉద్యోగ కల్పన అన్ ఎంప్లాయ్మెంట్ హతావో పథకంలో బాగంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం వచ్చేవరకు అన్ని రంగాల్లో ఉచితంగా ట్రైనింగు ఇస్తూ వసతి ఆహారం కూడా కల్పించబడును
9. బిసి ల్లో ,ఎస్సీ ల్లో,ఎస్టీల్లో కల్పమని కొన్ని కులాలు ,ఏబిసిడిలుగా చేయమని మరికొన్ని కులాలు ,25 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నరు.అందుకే సమన్యాయం కొరకు ,అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్.
10. కోటేశ్వరుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడు ,కానీ పేదవాడు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉంటారు ,అందుకే ,పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ గురించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఆయన తెలిపారు.

# రేపు విశాఖకు జగన్



అమరావతి: నవంబర్ 2 నుండి 8వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న ఇంటర్నేషనల్ కమిషన్ అండ్ ఇరిగేషన్ డ్రైనేజ్ (ఐసిఐడి) 25వ కాంగ్రెస్ సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకుగాను నవంబర్ 2 ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో పర్యటించనున్నారని ముఖ్యమంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి కే.నాగేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఉదయం 8:05 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి 8:50 గంటలకు విశాఖ ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధురవాడలోని ఐటీ హిల్ నెంబర్ 3కి చేరుకొని అక్కడి నుండి రోడ్డు మార్గంలో 9:30 గంటలకు రుషికొండ వద్ద ఉన్న రాడిసన్ బ్లూ రిసార్ట్ కు చేరుకుంటారు. అనంతరం 9:30 నుండి 11:00 వరకు ఇంటర్నేషనల్ కమిషన్ అండ్ ఇరిగేషన్ డ్రైనేజ్ (ఐసిఐడి) 25వ కాంగ్రెస్ సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గంటారు. ఈ కార్యక్రమం అనంతరం 11:05 గంటలకు రాడిసన్ బ్లూ రిసార్ట్ రిసార్ట్ నుండి బయలుదేరి రోడ్డు మార్గంలో మధురవాడ ఐటి హిల్ నెంబర్ 3 బద్ద ఉన్న హెలిపాడ్ కు చేరుకొని అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో 11:35 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. అక్కడి నుండి ఆయన 11:45 గంటల ప్రత్యేక విమానంలో విశాఖపట్నం నుండి బయలుదేరి 12:30 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

# జీవితంలో మర్చిపోలేను..
## మీ అభిమానంతో నా జన్మ ధన్యమైంది..: చంద్రబాబు
### చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు



రాజమండ్రి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన తర్వాత 52 రోజుల నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం విడుదలయ్యారు. చంద్రబాబు ఆరోగ్య కారణాలు, కంటి ఆపరేషన్‌ను పరిగణనలోకి తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. సుదీర్ఘ వాదనల తర్వాత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, జైల్లో చేసిన ఆరోగ్య పరీక్షలు, వైద్యుల నివేదికలు, చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల లేఖలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తున్నట్టు తెలిపింది. దీంతో రాజమండ్రి జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. బయటకు రాగానే మనవడు దేవాన్ష్‌ను హత్తుకొని ముద్దాడారు. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు భారీగా చేరుకున్న టీడీపీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మట్లాడారు."మీ అభిమానంతో నా జన్మ ధన్యమైంది. నేను చేసిన అభివృద్ధిని 52 రోజులూ గుర్తు చేసుకున్నారు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు మీరందరూ మద్దతు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ, విదేశాల్లోనూ ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపారు.. పూజలు, ప్రార్థనలు చేశారు. మీరు చూపించిన అభిమానాన్ని జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను'' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# భారతీయులకు ఉచిత వీసా: థాయ్ లాండ్ ప్రకటన

బ్యాంకాక్ : పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు థాయ్ లాండ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, తైవాన్ నుండి వచ్చే పర్యాటకులకు ఉచిత వీసాలను కల్పిస్తున్నట్లు నిర్ణయించింది. నవంబర్ నుండి వచ్చే ఏడాది (2024) మే వరకూ ఈ ఉచిత వీసా పథకం అమలులో ఉంటుందని థాయ్ లాండ్ ప్రభుత్వం ప్రకటించింది. భారత్, తైవాన్ నుండి వచ్చే వారు వీసా లేకుండా 30 రోజులు థాయ్ లాండ్‌లో పర్యటించవచ్చని తెలిపారు. మలేషియా, చైనా మరియు దక్షిణ కొరియా తర్వాత సుమారు 1.2 మిలియన్ల మంది పర్యాటకులతో ఈ ఏడాది భారత్ నాలుగవ స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో నిలిచిన చైనా పర్యాటకులకు ఇటీవల ఉచిత వీసా సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. తాజాగా భారత్, తైవాన్‌లను అనుమతించింది. ప్రభుత్వ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 29వ తేదీ వరకూ 22 మిలియన్ల మంది థాయ్ లాండ్ సందర్శనకు వెళ్లారు. దీని ద్వారా 927.5 బిలియన్ బాట్ (25.67 బిలియన్ డాలర్లు) ఆదాయం సమకూరింది. ఇక ఈ ఏడాది 28 మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షించాలని థాయ్ లాండ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



# నా ఫోన్ కూడా తీసుకోండి, భయపడేది లేదు..
### కేంద్రంపై రాహుల్ మండిపాటు




న్యూఢిల్లీ: ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం భగ్గుమనడంతో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఎన్ని ఫోన్లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని ఫోన్లు ట్యాప్ చేయండి.. నా ఫోన్ కూడా తీసుకోండి, భయపడేది లేదు..అని అన్నారు. దేశంలోని పలువురు విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, వారికి యాపిల్ సంస్థ నుంచి అలర్ట్ మెసేజ్‌లు కూడా వచ్చాయని ఆయన అన్నారు.దీనికి ముందు, పలువురు ప్రతిపక్ష నేతలు తమ ఐ ఫోన్‌లను హ్యాక్ చేసేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందంటూ ఆరోపించారు. ఈ మెసేజ్‌లు అందుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్, శివసేన నేత ప్రియాంక చతుర్వేది, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్‌కు చెందిన పవన్ ఖేరా ఉన్నారు. వీరంతా తమ ఐ ఫోన్‌లకు వచ్చిన అలర్ట్ మెసేజ్‌లను స్క్రీన్ షాట్ తీసి ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. హెూంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయాలను ట్యాగ్ చేశారు.

ఇది నేరగాళ్లు, దొంగలు చేసే పని..

కాగా, విపక్ష నేతల ఫోన్ల ట్యాపింగ్‌పై రాహుల్ గాంధీ మంగళవారంనాడు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంతో మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మీరు ఎన్ని ఫోన్లు హ్యాకింగ్ చేయాలని అనుకుంటారో అన్నీ చేయండి. నా ఫోన్ కూడా తీసుకోండి. నేను భయపడను. ఇది నేరగాళ్లు, దొంగలు చేసే పని. మా కార్యాలయానికి చెందిన అనేక మందికి ఈ మెసేజ్‌లు వచ్చాయి. కేసీ వేణుగోపాల్, సుప్రియ, పవన్ ఖేరకు కూడా మెసేజ్‌లు వచ్చాయి. వాళ్లు (బీజేపీ) దేశంలోని యువత దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాహుల్ అన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో విజయవంతంగా ముగిసిన హెలికల్ ఇన్‌సైట్ పై వర్క్ షాపు



చీరాల, అక్టోబర్ 31, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో,హెలికల్ ఇన్ సైట్ పై వర్క్ షాపు ను విజయవంతంగా నిర్వహించారని, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. హెలికల్ ఇన్ సైట్ అనేది బిజినెస్ ఇంటలిజెన్స్ ఫ్రేమ్ వర్క్ టూల్ అని, వివిధ కంపెనీలు తమ వద్దనున్న డాటాను విశ్లేషించి, దానిలో దాగిఉన్న నిగూఢమైన విషయాలను వెలికి తీసి, దాని ద్వారా తమయొక్క వ్యాపార సంబంధమైన నిర్ణయాలను, చేయుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా రిపోర్టులను, డాష్ బోర్డులను తయారు చేయటం జరుగుతుందన్నారు. డేటాసైన్స్ విభాగం వారి ఆధ్వర్యంలో, బి.టెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులకు హెలికల్ ఇన్సైట్ పై వర్క్ షాపును నిర్వహించినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ప్రస్తు త సంక్లిష్ట ప్రపంచంలో డెసిషన్ మేకింగ్ కు, అసంఖ్యాకమైన పారా మీటర్స్ ఉన్న పరిస్థితులలో, డేటా విశ్లేషణ, డేటా మైనింగ్ వంటి ప్రక్రియ లలో నాణ్యమైన నిర్ణయాలకు, ఉపయోగపడు సాంకేతిక పరికరాలలో, హెలికల్ ఇన్సైట్ విలువైన ప్రక్రియ అని, ప్రధానోధ్యాపకులు తెలిపారు. ఈ వర్క్ షాపును ఇండియన్ సర్వర్స్ వారి సహకారంతో నిర్వహించినట్లు, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.సుబ్బారావు తెలిపారు. ఈ వర్క్ షాపు లో, ఇండియన్ సర్వర్స్ ప్రతినిధి సాయి సతీష్ డేటా సైన్స్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వర్క్ షాప్ నందు, సాయి సతీష్ డేటా సైన్స్ విద్యార్థులకు, హెలికల్ ఇన్ సైట్ పై అవగాహన కల్పించి, యూజర్ ఇంటర్ పేస్లను, డాష్ బోర్డ్ ను,వివిధ డేటా బేస్ ను తయా రు చేయటం, రియల్ టైమ్ ఎనాలిసిస్, డేటా షేరింగ్, డెటా సెక్యూరిటి తదితర అంశాలపై, విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటిపై ప్రాక్టి కల్స్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో డేటా సైన్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు





విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశ సమైక్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ది.31.10.2023వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.ఈ సందర్భంగా భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి అయిన సర్దార్ వల్లభాయిపటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రోజున జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏకా దివస్) సందర్భంగా దేశ సమైక్యతను గుర్తు చేసుకోవడం జరిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే మన భారత దేశానికి ఒక ప్రత్యేకత ఉందని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన దేశం భారత దేశమని, మన భారత దేశంలో వివిధ భాషలు, జాతులు, మతాలు, కులాలు మరియు సంస్కృతుల కలయికతో కూడుకున్న దేశం కావున, దేశ ఐక్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందని పోలీస్ కమీషనర్ అన్నారు.అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితమవుతామని, అంతేకాక ఈ సందేశాన్ని తోటివారిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ, దేశ అంతర్గతం భద్రతను పటిష్టపరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తామని తీర్మానం చేస్తున్నామని పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞను చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు విశాల్ గున్ని ఐ.పి.ఎస్. స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి. సి. హెచ్.లక్ష్మీపతి , ఎ.సి.పి.లు కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్ .కే.వెంకటేశ్వర రావు , చెంచి రెడ్డి , ఏ.ఓ. టి.రంగారావు , సి.ఎస్.బి., సి.పి.ఓ.అధికారులు మరియు సిబ్బంది, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో" జిల్లా స్థాయి కి నలుగురు విద్యార్థులు



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరుప్రోలు వారి పాలెం, బాపట్ల మండలం నుండి "స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో" భాగంగా జిల్లా స్థాయి కి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు .నాయుడు వెంకట లావణ్య అనే విద్యార్థిని జిల్లా స్థాయిలో ట్రిపుల్ జంప్ నందు రెండవ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.సదరు పాఠశాల పిఈటి కుమారి నాగ మారుతి పర్యవేక్షణలో పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో మంచి గుర్తింపు తీసుకుని వచ్చినందుకు అభినందన సభ పాఠశాల ప్రధానోపాధ్యాయిని అమీర్ శెట్టి రమాదేవి అధ్యక్షతన జరిగినది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంటూరు ఇంటలిజెన్సీ డిఎస్పీ మరియు భావపురి గ్రంధాలయ సమితి గౌరవ అధ్యక్షులు గారైన గొల్లి లక్ష్మయ్య పాల్గొని గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు మంచి ప్రోత్సాహం ఇస్తే ఇటువంటి అవార్డులు ,రివార్డులు పొందగలుగుతారని మారుమూల గ్రామమైన మరుప్రోలు వారి గ్రామంలోని అతి పేద కుటుంబం నుంచి వచ్చిన నాయుడు వెంకట లావణ్య విద్యార్థిని ఆటల పోటీలు నందు మ0చి స్థానం సంపాదించుట గ్రామానికి గర్వకారణమని, చిన్నారిని వారి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులందరినీ అభినందించినారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే సహకారంతో గేమ్స్ నందు విద్యార్థులతో పాటు విద్యార్థినులు కూడా మరింతగా రాణించాలని ,వెంకట లావణ్యను ఆదర్శంగా తీసుకొని మిగిలిన విద్యార్థులు ఆటపాటల నందు మరింతగా రాణించాలని కోరినారు. మరొక అతిథి ఫోరం ఫర్ బాపట్ల సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబా పాల్గొని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించినట్లయితే అటు విద్యాపరంగా, శారీరకంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్నదని ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగుతీయుట, తద్వారా ఆటపాటల నందు రాణింపజేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించినారు.మరొక విద్యార్థిని బక్క ప్రవళిక కూడా క్రీడల్లో రాణిస్తున్న సందర్భంగా అభినందించుట జరిగినది.ఈ సందర్భంగా నాయుడు వెంకట లావణ్యను వారి తల్లిదండ్రులను మరియు బక్క ప్రవళిక విద్యార్థిని సాలువ, బొకే మరియు పెన్నులను బహుకరించి అభినందించడం జరిగినది.పై కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు జీవి ముత్తాయపాలెం ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కే. రవీంద్రబాబు, డి నాగమణి,ఎస్ కే బషీరునిసా బేగం,%చీ%. మధుసూదన్ యాదవ్ డి లక్ష్మి కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందనలు తెలియజేసినారు.

## చంద్రబాబు అరెస్టుపై ఏపీ బీఆర్ఎస్ పార్టీ స్పందన



అంతరాత్మ ప్రతినిధి, చంద్రబాబుకి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం వల్ల న్యాయ వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం మరింత పెరుగుతుందని ఏపీ బీఆర్ఎస్ పార్టీ నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ అన్నారు. సమాజంలో నాలుగు స్తంభలైన ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ , శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా వ్యవస్థ నాలుగు పాదాలుగా ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని అన్నారు. గత కొంతకాలంగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు రాజకీయ కోణంలో ప్రతి ఒక్కరు చూస్తున్నారే గాని న్యాయ వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకోలేదని అన్నారు, చంద్రబాబు నాయుడు ని సిఐడి అధికారులు అరెస్టు చేసిన విధానం సరిగా లేదని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ , కేటీఆర్ మరియు ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. తోట చంద్రశేఖర్ ఖండించారని ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ గుర్తు చేశారు

## జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా సమైక్యతా రన్ ను నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : దేశ సమైక్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ది.31.10.2023వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు విజయ



వాడ బెంజ్ సర్కిల్ నుండి సిటీ ఆర్మడ్ గ్రౌండ్స్ వరకు సమైక్యతా రన్ ను నిర్వహించడం జరిగింది.ఈ సమైక్యతా రన్ ను విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద డిప్యూటి పోలీస్ కమీషనర్ అజిత వేజెండ్ల ఐ.పి.ఎస్.మరియు అడ్మిన్ డి.సి.పి.మోకా సత్తిబాబు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. బెంజ్ సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ రన్ లో అధికారులు మరియు పోలీస్ సిబ్బంది. జాతీయ జెండాలను మరియు వివిధ రకాల ప్లకార్డ్ ద్వారా జాతీయ సమైక్యతను తెలియజేస్తూ సిటీ ఆ గ్రౌండ్స్ వరకు ఈ రన్ సాగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటి పోలీస్ కమీషనర్ అజిత వేజెండ్ల ఐ.పి.ఎస్.అడ్మిన్ డి.సి.పి.మోకా సత్తిబాబు గార్లతోపాటు, సి.ఎస్. డబ్ల్యూ. డి.సి.పి బి.రామకృష్ణ , ఏ.సి.పి.లు. ఆర్.ఐ.లు. ఆర్.ఎస్.ఐ.లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీఎస్ జీవో 116 ఉపసంహరించుకోవాల్సిందే..: ఆపస్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అడుగడుగునా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పి ఉద్యోగులు వద్దంటున్న గ్యారంటీడ్ పెన్షన్ స్కీం (జిపిఎస్) అమలుకు అసెంబ్లీ తీర్మానం, గవర్నర్ ఆమోదం తెప్పించి ఈరోజు 116 జిఓ విడుదల చేయడం శోచనీయమని, ఉద్యోగ ఉపాధ్యాయుల పోరాటాల ద్వారా ఎప్పటికైనా ఉపసంహరించుకోవాల్సిందే అని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి యస్ బాలాజీలు పేర్కొన్నారు

## 139వ జర్నలిస్టుల జాతీయ సదస్సు విజయవంతం

రాజకీయ నాయకుల్లో చర్చ.. మేయర్ రాయన భాగ్యలక్ష్మి.



అమరావతి ప్రజాపాలన ప్రతినిధి :: ఈనెల అక్టోబర్ 28వ తేదీన జరిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ సదస్సు విజయవంతమై, ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు ఓ చక్కటి యూనియన్ వచ్చిందంటూ..ప్రశంసలు జల్లు కురవ్వడంతో విజయవాడ మీడియాలో ఒకసారిగా సంచలనం రేకెత్తించింది. దీంతో విజయవాడ నగరంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మధ్య చర్చ జరగడంతో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు గుర్తింపు వచ్చింది.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి రామకృష్ణ, జాతీయ కార్యదర్శి డా.డోల అప్పన్న, జాతీయ కమిటీ సభ్యులు డా.తిత్తి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెహరా షణ్ముఖరావులు నేటి సాయంత్రం (31 -10-2023) విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలవతో సత్కరించి ఐ ఎఫ్ డబ్ల్యూజె జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మీరు నిర్వహించిన జాతీయ సదస్సు వల్ల మీడియాలో సంచలనం రేకెత్తించింది.. అంతేకాకుండా మా రాజకీయ నాయకులందరూ చర్చించుకోవడం జరిగిందని, జాతీయస్థాయి జర్నలిస్టులను ఆంధ్రప్రదేశ్ తరపున విజయవాడ నడిబొడ్డులో జాతీయ సదస్సు ఏర్పాటు చేయటం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## కార్పొరేటర్ ఉద్ధంటి సునీత. డివిజన్లో ఎనిమిదో రోజు గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు . మంగళవారం 01 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్మిల్ నగర్లో విస్తృతంగా పర్యటించి.. 120 గడపలను సందర్శించారు. స్థానిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాల, కాలేజీలను సందర్శించిన ఆయన.. విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారందరికీ పింఛన్ అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. అలాగే పలు అపార్ట్ మెంట్ల అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేకంగా భేటీ అయి.. అర్జీలు స్వీకరించారు. నగరానికి ధీటుగా శివారు కాలనీలను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మురుగునీటి పారుదల వ్యవస్థ, సౌకర్యవంతమైనరహదారులు, పుష్కలమైన తాగునీరు, మెరుగైన విద్యుత్ వ్యవస్థ వంటి సకల సదుపాయాలను కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఆళ్ల ప్రసాద్ రెడ్డి, ఉద్ధంటి సురేష్, బండి వేణు, మండాది వెంకట్రావు, పావని, అనంతలక్ష్మి, నాగరాజు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో తెలుగుదేశం సంబరాలు



ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ నేత జగన్ అవినీతి పాలన. తెలుగుదేశం అధినేత బెయిల్ రావడంతో సంబరాలు నిర్వహించారు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు కు హై కోర్టు లో బెయిల్ మంజూరు కావటం తో శ్రీకాళహస్తి తెలుగు దేశం పార్టీ,, కార్యకర్తలు, బాణా సంచా పేల్చి సంబరాలు అంబరాన్ని అంటాయి, ఎస్ సివి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వై ఎస్ ఆర్ పార్టీ అధికారం లో అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని, అక్రమ అరెస్ట్ సమంజసమా? రాబోయే ఆరు నెలల కాలం లో తెలుగు దేశం పార్టీ అధికారం తధ్యమని తెలిపారు. రాష్ట్రంలో ఎర్ర చందనం, మద్యం మాఫీయా, భూ కబ్జా లు, మైనింగ్, గంజాయి, చెరువులు, దోచుకుంటున్నారు, కోట్లు సంపాదిస్తున్నారు ప్రజలు త్వరలో బుద్ధి చెప్పు తారని తెలిపారు, ఎస్ సివి నాయుడు, బొజ్జల బృందమ్మ, రిషితా రెడ్డి, సత్రవాడ మునిరామయ్య , దిలీప్, నారాయణ యాదవ్ పలువురు తెలుగు దేశం కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది.. చంద్రబాబుకి పట్టిన గ్రహణం వీడింది

### అల్లా ఆశీస్సులు చంద్రబాబుపై ఉండాలి.. సోలంకి రాజు జైన్




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలోవిజయవాడ నగరంలో డి వి మేనర్ రోడ్డులో చంద్రబాబు కి బెయిల్ వచ్చిన సందర్భంగా టిడిపి నాయకుల సంబరాలు భారీ ఎత్తున స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్, విజయవాడ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అమానుల్లా ఖాన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు,, ఎన్టీఆర్ జిల్లా ప్రొఫెషనల్ రింగ్ ప్రధాన కార్యదర్శి వసీం అక్రమ్, 37వ డివిజన్ అధ్యక్షులు పిల్ల సుదర్శన్ రావు, తాజుద్దీన్, హుస్సేన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దళితరత్న పరిశపోగు రాజేష్

## పిఠాపురంలో ఘనంగా పటేల్ జయంతి వేడుకలు..



పిఠాపురం, ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పిఠాపురం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పటేల్ లాంటి మహనీయుని ఆశయాలను జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుణికి పుచ్చుకుని, రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచక పాలనపై అలుపెరుగని పోరాటం సాగిస్తున్నాడని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌తో సంబరాలు



ప్రజాపాలన ప్రతినిధి :జాతీయ అధ్యక్షులు మా అభిమాన నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత . నారా చంద్రబాబు నాయుడు . బెయిల్ పై రిలీజ్ కావడంతో పశ్చిమ నియోజకవర్గం లిబుద్ధ వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగు తమ్ముళ్లు ఆనంద కోలాహలం తో బాణాసంచ పేలుళ్లు మిఠాయిలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంద్రేగుల రవీంద్ర, 52 వ డివిజన్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, సాదరబోయిన ఏడుకొండలు,పత్తి నాగేశ్వరరావు, ఈగల సాంబ, భూదాల నందకుమారి, కర్రీ సునీత, అమర మురళి, సోమి వెంకటేశ్వరరావు, పిల్లా సాయి, గుండు సుధాకర్, బోకం సత్తిబాబు, తిరువీధుల జగదీష్,%ణ% దుర్గారావు, మాచర్ల నరసింహారావు, బొమ్మిడి రాము, అంకలపల్లి వాసు, దుంపల రాంబాబు, రాజగిరి అశోక్, జితేందర్ దేవాసి, శీలం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు,

## ఎఐటీఎస్ లో రాష్ట్రీయ ఏక్తా దివస్




రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయంతిని పురస్కరించుకొని ఈనెల 31వ తేదిన జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. మంగళవారం సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏక్తా దినోత్సవంను యూనిటీ డే ప్రతిజ్ఞను విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవి నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రీయ ఏక్తా దివస్ ను జరుపుకొనుటకు గల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎల్ ఓబులపతి, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాలలకు ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదాం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 31 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో స్థానిక ప్రకాష్ నగర్ లో గల షాధిఖాన నందు పల్నాడు జిల్లా మాలల ఆత్మీయ సమావేశం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పాల్గొనగా పట్టణంలోని గుంటూరు రోడ్డు నుండి భారీ ర్యాలీతో మల్లమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీగా వేదిక షాధిఖానా వద్దకు రావడం జరిగింది ఈ సమావేశానికి సభా పరిచయం నరసరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సేవా సామియేలు నిర్వహించగా సభ అధ్యక్షులుగా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోండ్రు విజయ్ నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగిన తర్వాత పల్నాడు జిల్లాగా ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి సమావేశానికి వచ్చిన ఏడు నియోజకవర్గాల కమిటీ అందరికీ రానున్న రోజుల్లో మాలల ఐక్యత కోసం బలంగా పనిచేయాలని మాల కన్నమదాసు కొనియాడిన ఈ పల్నాడు జిల్లాలో మాలల సత్తా మాలల ధైర్యం మాలలను రాజకీయ పార్టీలకు తొత్తులుగా వాడుకునే నాయకులకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని ఏ రాజకీయ పార్టీలోనైనా మాలలు కొనసాగుతారని ఆ పార్టీల్లో ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు రానున్న ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించటానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని,నియోజకవర్గాల్లో మాల సమస్యల పక్షాన పని చేయ డానికి మహిళా కమిటీలను కూడా పూర్తి చేయాలని నియోజకవర్గం అధ్యక్షులుకు పిలుపునిచ్చారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన మాల సైన్యానికి ఏ రాజకీయ పార్టీ ఒత్తిడి లకు లోబడి పల్లెల్లో వివాదాలకు వెళ్ళొద్దని సామాజికంగా ఆర్థికంగా ఎదిగే మీ ప్రయత్నానికి మాల మహానాడు రాష్ట్ర కమిటీ జాతీయ కమిటీ అందుబాటులో ఉంటుందని వచ్చే ఎన్నికలలో మాలలకి ప్రాధాన్యత ఇచ్చే విషయంలో ఏ రాజకీయ పార్టీ అలసత్వం వహించిన మాల మహానాడు కమిటీ నుండి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్ లను నిలబెట్టి కాన్సిరాం సిద్ధాంతంతో మా ఓటు మా రాజాధికారం అనే నినాదంతో ముందుకు వెళ్తామని, ఎన్నో సంవత్సరాల అనుభవం కలిగి పట్టణ అధ్యక్షుడు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ ను జాతీయ కమిటీలోకి తీసుకుంటున్నట్లు తెలియజేశారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో నిరంతరం మాలలతో పాటు ఈ ప్రాంతంలో అన్ని వర్గాల సమస్యల పక్షాన పనిచేస్తున్న ఏకైక సంఘం మాల మహానాడు అని మాలలకు మాత్రమే కాదు రానున్న రోజుల్లో అన్ని వర్గాలకు నాయకత్వం వహించే దిశగా అంబేద్కర్ వారసులుగా ఈ ప్రాంతంలో బలంగా పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పక్షాన పని చేయాలని ప్రతి సమస్య పక్షాన మాల మహానాడు ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పిల్లి మేరీ,ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు దారా హేమా ప్రసాద్, నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు వుస్తేల జయరావు, వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు చిలకలూరిపేట నియోజకవర్గం అధ్యక్షులు సురేష్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు చంద్రయ్య గురజాల నియోజకవర్గం నాయకులు వాసు పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు చంద్ర నరసింహారావు మరియు జిల్లాలోని వివిధ మండలాల గ్రామస్థాయి నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు ...

## అత్యంత ఘనంగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



చీరాల, అక్టోబర్ 31, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి జన్మదిన సందర్భంగా, నియోజకవర్గ వ్యాప్తంగా, బలరామ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైసిపి నేతలు చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు,పూజలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా, ఆయా మండలాల పరిధిలోను, పంచాయతీలలోను, గ్రామాలలోనూ వైసిపినాయకులు, ఎమ్మెల్యే బలరామ్ జన్మదిన వేడుకలతో పాటు, వెంకటేష్ త్వరగా కోలుకోవాలని పూజలు,ప్రార్థనలు చేశారు. చీరాల గడియార స్తంభం సెంట ర్లో, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి జన్మదిన వేడుకలను,అత్యంత ఘనంగా నిర్వహించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజక వర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ త్వరగా కోలుకుని, ప్రజాసేవ చేసేందుకు రావాలన్న ఆకాంక్షను, వైసిపి నేతలు వ్యక్తం చేశారు.అనంతరం ఏరి యా ఆసుపత్రి కాన్పుల వార్డులో ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణీ, భారీ అన్నదాన కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, టౌన్-1 పార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, వైసిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, వైసిపి వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్బీకే ఛైర్మన్లు కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్లు, వివిధ హొదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, చీరాల,వేటపాలెం మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కరణం బలరామ్, కాబోయే ఎమ్మెల్యే వెంకటేష్ కలకాలం బాగుండాలి



వేటపాలెం, అక్టోబర్ 31, ప్రజాపాలన : అహర్నిశలు చీరాల నియోజకవర్గ అభివృద్ధికై తపించే, చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే కరణం బలరా మ కృష్ణమూ ర్తి, కాబోయే ఎమ్మెల్యే, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు కలకాలం బాగుండాలని, ఏపీయం బూదాటి శ్రీనివాసులు అన్నారు. ఏపీయం బూదాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే బలరామ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొ లుత ఎమ్మెల్యే బలరామ్ జన్మదిన వేడుకల్లో భాగంగా, కేక్ కట్ చేసి, అందరికీ కేక్, స్వీట్లు పంచిపెట్టారు. ఇంచార్జి వెంకటేష్ త్వరగా కోలుకొ ని, ప్రజాసేవలో నిమగ్నం అవుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వేటపాలెం పిహెచ్‌సి(ప్రభుత్వ వైద్యశాల)లోని రోగులకు, దేశా యిపేట అనాధ వృద్ధశరణాలయంలో వృద్ధులకు ఫ్రూట్స్, బ్రెడ్, స్వీట్స్ పంపిణీ తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో డిఆర్‌డిఎ సిబ్బంది, విఓఎ లు పాల్గొన్నారు.

## పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉంది.- రోటరీ ప్రతినిధులు




చీరాల, అక్టోబర్ 31, ప్రజాపాలన : చీరాల శాసనసభ్యులు బలరామకృష్ణమూర్తి జన్మదిన సందర్భంగా, పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, పేద ప్రజలకు అండగా రోటరీ క్లబ్ ఎప్పుడు ఉంటుందని, ప్రెసిడెంట్, కార్యదర్శి లు రామ కృష్ణ , నాగమల్లేశ్వరరావులు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి వారి ఆధ్వర్యంలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి జన్మదినం సందర్భంగా, చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అడ్డగడ మల్లిఖార్జున ఆర్థిక సహకారంతో, హాస్పి టల్ సూపరిం టెండెంట్ డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో, గర్భిణీ లకు పౌష్ఠికాహారం, పండ్లు, బ్రె డ్లు, జుబ్బాలను పంపిణీ చేశా రు.కార్యక్రమంలో నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగ మల్లేశ్వరరావు, పుల్లెల సుబ్రహ్మ ణ్యం, డాక్టర్ విజయ్ కుమార్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి.డాక్టర్ తాడివలస దేవరాజు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల తెలుగు జాతికి పండుగ



పర్చూరు, అక్టోబర్ 31, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు విడుదల, తెలుగుజాతికి ఓ పండుగని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.చంద్రబాబును విడుదల చేస్తూ, హైకోర్టు బెయిల్ మంజూ రు చేయడం పట్ల, ఎమ్మెల్యే ఏలూరి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ,బాబు కేసులో న్యాయమే గెలుస్తుం దని, న్యాయం బాబు వైపు ఉందన్నారు. వైసిపి కుట్రలను, కుతంత్రాలను చేధించుకొని, చంద్రబాబు బయటకు వస్తున్నారన్నారు. చంద్రబాబు కు బెయిల్ రావడం సంతోషకరం అన్నారు. ఈ కేసులో బాబు కడిగిన ముత్యంలా, బయటకు వస్తారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. బెయిల్ మంజూరులో జాప్యం జరిగినా, న్యాయం మన వైపు పలికి, బెయిల్ మంజూరు కావడం శుభపరిణామం, ఆనందదాయకమన్నారు. అధినేత చంద్రబాబు సింహంలా, జైలు నుంచి బయటకు వచ్చి, తెదేపా శ్రేణులను మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకు అడుగేసేలా, దార్శని కుడిలా వ్యవహరిస్తారని అన్నారు.తెలుగు ప్రజలకు ఈరోజు ఓ శుభ దినం అన్నారు. ప్రపంచమంతా చంద్రబాబు కోసం ఎదురుచూస్తుంద న్నారు. ప్రపంచంలో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న నాయకుడు ఒక్క చంద్రబాబే అన్నారు. చంద్రబాబు పై ఆధారాలు లేకుండా, కేసులు పెట్టారన్నారు. నిన్న కూడా మద్యం కంపెనీలపై ఒక కేసు పెట్టారని గుర్తు చేశారు.లక్ష కోట్లను జగన్ మద్యం ద్వారా దోచు కుని, తాడేపల్లి ప్యాలెస్‌లో దాచాడనన్నారు. జగన్ తన అనుయాయులతోనే, చంద్రబాబుపై కేసులు పెట్టించాడని, అక్రమ కేసులు నిలవవన్నా రు. రోడ్డు లేని ఇన్నర్ రింగ్ రోడ్డుపై ఒక కేసు పెట్టారని,గౌతంరెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ స్కాం అని కేసు పెట్టించారని, ఇలా ఎన్ని కేసులు పెట్టి నా, న్యాయం గెలుస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. నిజమే గెలవాలని నారా భువనేశ్వరి, పెట్టిన కార్యక్రమం ద్వారా నిజమే గెలిచిందన్నారు. చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో, ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం అవుతారని, ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

– నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు

అధినేత చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావడంతో, పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, గ్రామ గ్రామాన సంబరాలు ఆకాశాన్నంటాయి. మా ర్టూరు, పర్చూరు, యద్దనపూడి, చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు మండల కేంద్రాలలో,ఆ పార్టీ కార్యాలయాలవద్ద, ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆదేశాల మేరకు, స్వీట్లు పంచి కాల్చారు. మార్టూరులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామా రావు విగ్రహానికి పాలాభిషేకంచేశారు. మార్టూరులో నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పర్చూరులో బాబు కోసం అంటూ, తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి, బొమ్మలసెంటర్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఇంకొల్లు లో పార్టీ కార్యాలయం వద్ద, సినిమా హాల్ సెంటర్ లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, ఆనందం వ్యక్తం చేసి, అందరికి స్వీట్లు పంచి పెట్టారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 01, నవంబరు 2023

# సీమను ఎడారి చేసే చీకటి చట్టం!

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ లబ్ధి కోసం అక్టోబర్ 6, 2023న ఒక చీకటి చట్టాన్ని తీసుకొచ్చాయి. అంతర్ రాష్ట్ర నదీ వివాదాల చట్టం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టానికి తూట్లు పొడుస్తూ కేంద్ర మంత్రివర్గం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ చీకటి చట్టాన్ని తెచ్చింది. కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని విచారణాంశాలను (టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)ను సమూలంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ చీకటి చట్టం తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోవడంతో కేంద్ర ప్రభుత్వం బరితెగించి, రాజకీయ లబ్ధి కోసం ఈ చీకటి చట్టం చేసింది. రాయలసీమను బలిపీఠం పైకి ఎక్కించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని ప్రాజెక్టువారీగా కాకుండా, ఒక ఏకమొత్తంగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాలకు నీటి పంపకం చేయాలనే అంశాన్ని విచారణాంశంగా (టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్) బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పచెప్పారు. అలాగే గోదావరి జలాలను పోలవరం ద్వారా కృష్ణా డెల్టాకు మళ్ళించడం ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాలను రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలకు పంచే అంశాన్ని విచారణాంశంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పచెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భవిష్యత్తులో గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్లించడం ద్వారా ఆదా అయ్యే జలాలను రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలకు పంచే అంశాన్ని విచారణాంశంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పచెప్పారు. తెలంగాణ రాష్ట్రం తమ ప్రాంతంలోని కృష్ణా నది మీద ఆధారపడిన ప్రాజెక్టులకు గోదావరి జలాలను మళ్ళించడం ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంచే అంశం విచారణాంశంగా ఈ చీకటి చట్టంలో తీసుకురాకపోవడం గమనార్హం. ఈ చీకటి చట్టం వల్ల రాయలసీమకు నష్టం అపారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు హక్కుగా ఉన్న 811టిఎంసీలలో సగం వాటా కావాలని కోరిన తెలంగాణకు అనుకూలంగా చేపట్టిన జీవో వలన ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు విఘాతం కలుగుతుంది. విభజిత ఆంధ్రప్రదేశ్ 512 టిఎంసిల నీటి హక్కులలో కొంతమేరకైనా హక్కులు కోల్పోతాం. కెసి కెనాల్, ఎల్.ఎల్.సి, హెచ్.ఎల్.సి, ఎస్.ఆర్.బి.సి. నీటి వాటాల్లో కోత వలన రాయలసీమ సాగునీటికి తీవ్ర నష్టం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా డెల్టాలో ఆదా అయ్యే నీరు, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులకు కాకుండా తెలంగాణ ప్రాజెక్టులకు లబ్ధి చేకూరుస్తుంది. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా శ్రీశైలం రిజర్వాయర్ వద్ద ఆదా అయ్యే 80 టిఎంసీల కృష్ణా జలాలలో రాయలసీమ నీటిని పొందడం అటుంచి, ఉన్న నీటి హక్కులను కూడా కోల్పోతుంది. ఈ 80 టిఎంసీలలో గతంలో జరిగిన అంతర్ రాష్ట్ర నదీ ఒప్పందాల వలన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు 35 టిఎంసీలు పోగా మిగిలే కృష్ణా జలాలు 45 టిఎంసిలు మాత్రమే. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి చట్టం వలన పోలవరం నిర్మాణం ద్వారా ఆదా అయ్యే ఈ 45 టిఎంసీలలో కూడా తెలంగాణ సగ భాగం అంటే 22.5 టిఎంసీల హక్కు పొందితే, ఇక మనకు ఆదా అయ్యే కృష్ణా జలాలు 22.5 టిఎంసీలు మాత్రమే. ఇరవై ఏళ్ళ క్రితం కృష్ణా డెల్టా ఆధునీకరణ వలన మిగిలే 29 టిఎంసిల జలాలలో 20 టిఎంసీలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీమా ఎత్తిపోతల పథకానికి, 9 టిఎంసీలను పులిచింతల పథకానికి కేటాయింపులు చేసారు. బీమా ఎత్తిపోతల పథకం శ్రీశైలం రిజర్వాయర్‌కు, జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉండటం వలన శ్రీశైలం వద్ద ఆదా అవుతాయి అనుకుంటున్న 22.5 టిఎంసీలలో 20 టిఎంసీలు శ్రీశైలం రిజర్వాయర్‌కు చేరకముందే వినియోగం అయిపోతాయి. ఫలితంగా శ్రీశైలం రిజర్వాయర్‌లోనికి నికరంగా చేరేది కేవలం 2.5 టిఎంసీలు మాత్రమే. పులిచింతలకు కేటాయింపులు చేసిన 9టిఎంసీల నీటిని కూడా శ్రీశైలం రిజర్వాయర్ నుండే తీసుకోవడం వలన శ్రీశైలం రిజర్వాయర్‌కు చేరుతాయని అనుకుంటున్న 2.5 టిఎంసీలు చేరకపోగా, రాయలసీమ హక్కుగా ఉన్న 6.5 టిఎంసీల నీళ్లను కూడా కోల్పోతాం. ఈ అంశంలో రాయలసీమ వాసులు తెలుసుకోవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నోటిఫై కానందున నీటి పంపకం పునఃసమీక్ష జరగాలంటే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలతో కలిసి నాలుగు రాష్ట్రాల మధ్య జరగాల్సి ఉంది. కాని కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే ఈ అంశానికి తెరలేపింది. పార్లమెంటు ద్వారా చట్టబద్ధమైన హక్కులను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పొందిన హక్కులను క్యాబినెట్ నిర్ణయాలతో బుట్టదాఖలు చేశారు. అంతర్ రాష్ట్ర నది వివాదాల పరిష్కార చట్టం- 1956 ప్రకారం ఏర్పడిన ట్రిబ్యునల్ నిర్ణయాలను మార్చే హక్కు సుప్రీంకోర్టుకు కూడా లేకున్నా కేంద్ర ప్రభుత్వం తన కండ బలంతో రాజ్యాంగ విరుద్ధంగా మంత్రివర్గంలో నిర్ణయాలు తీసుకున్నది. మరోపక్క కన్నబిడ్డల లాంటి రాష్ట్ర ప్రజల హక్కులు హరించిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతున్నట్టు నటిస్తున్నది. రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణ పట్ల విశ్వసనీయత కూడగట్టుకోలేని ప్రభుత్వం, ఈ చీకటి చట్టంపై సుప్రీంకోర్టులో పోరాడుతామని ప్రకటనలు మాత్రం గుప్పిస్తున్నది. ప్రభుత్వ ప్రకటనలకు, చేతలకు ఏ మాత్రం పొంతన ఉండదు అనడానికి అనేక ఉదాహరణలు ప్రజలకు తెలుసు. ఈ సంక్లిష్ట పరిస్థితులలో రాయలసీమ సమాజం మేల్కొని సాగునీటి హక్కులను కాపాడుకోకపోతే మన భావితరాలకు నివాసయోగ్యం కాని ఎడారిని మిగిల్చినవారిమౌతాం.

# వాస్తవాలను భరించలేని ఫాసిస్టు ప్రభుత్వం




గత కొన్నేళ్ళుగా ప్రపంచ ఆకలి సూచికలో మన స్థానం అధమ స్థాయిలో ఉంటోంది. అది కూడా దిగజారుతూ వస్తోంది. ఒకవైపు ఆకలి తీవ్రత, ఆకలిగొన్నవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతూ వుండడం, మరొక వైపు మన జిడిపి నానాటికీ పెరుగుతూ వుండడం–ఈ రెండు ధోరణులూ ఏక కాలంలో వ్యక్తం ఔతున్నాయి. ఈ ధోరణి నయా ఉదారవాద ధానాలతోబాటు కానవస్తోంది. అన్ని ఫాసిస్టు సంస్థలకూ ఒక ఉమ్మడి లక్షణం ఉంటుంది. వాళ్ళు జనం మీదకు వదిలే ప్రచారం బూటకం అని రుజువు చేసే ఆధారాలను వాళ్ళు పూర్తిగా తిరస్కరిస్తారు. ఆ ఆధారాలు వాస్తవమే అయినా ఆ విషయాన్ని ఒప్పుకోరు. మన దేశంలో అధికారంలో ఉన్న హిందూత్వ శక్తులు కూడా ఇదే మాదిరిగా ఉన్నారు. తమ ఆధ్వర్యంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక వేగంతో అభివృద్ధి చెందుతున్న దేశంగా దూసుకుపోతోందని, ఇంత మంచి పాలనను గతంలో ప్రజలు ఎన్నడూ చూసి వుండలేదని వాళ్ళు ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ సంస్థలు గాని, ఆఖరికి తమ ఆధీనంలో నడిచే ప్రభుత్వ సంస్థలు గాని ఆ ప్రచారానికి విరుద్ధంగా ఉన్న ఆధారాలను వెల్లడి చేస్తే అటువంటి ఆధారాలన్నీ తప్పుల తడకలని దబాయిస్తారు. ఇండియాలో ఫాసిస్టు హిందూత్వ శక్తుల ప్రచార సూక్తి చాలా స్పష్టం. "మోడీ ఏం చెప్తాడో అదే సత్యం" అన్నదే ఆ సూక్తి. అందుకు భిన్నంగా ఏ వాస్తవమైనా బైట పడితే అది తప్పు అయివుండాలి. వాళ్ళ లెక్కల్లో బహుశా అది కడు దుర్మార్గమైన ఉగ్రవాద కుట్రలో భాగం అయివుంటుంది. ఒక విషయాన్ని మొత్తంగానే తిరస్కరించడం వేరు, దానిని విమర్శనాత్మకంగా పరిశీలించడం వేరు. ఒకవేళ హిందూత్వ శక్తులు వెలుగులోకి వచ్చిన ఆధారాలను విమర్శనాత్మకంగా పరిశీలించి చర్చిస్తే అది చాలా ఉపయోగకరమైన చర్చ అవుతుంది. మేధోపరమైన మథనం ఎలా జరిగినా దాని వల్ల ఉపయోగమే. వెలికి తీసిన ఆధారాలను భిన్నమైన కోణాల నుండి పరిశీలించి నిగ్గు తేల్చడానికి గాని, ఆధారాలను సేకరించడానికి మరింత మెరుగైన పద్ధతులను అనుసరించడానికి గాని అది దారి తీస్తుంది. కాని అటువంటి మేధోపరమైన విమర్శనాత్మక చర్చ హిందూత్వ వాదులకు శక్తికి మించిన పని. వెలుగులోకి వచ్చిన వాస్తవాలను, వాటి ఆధారాలను తిరస్కరించడం ఒక్కటే వాళ్ళకి తెలుసు. ఆ ఆధారాలను, వాస్తవాలను ఎందుకు తిరస్కరించాలో ఆ కారణాలను కూడా వాళ్ళు చెప్పలేరు. మోడీ ప్రభుత్వం వాస్తవాలను, వాటికి సంబంధించిన ఆధారాలను తిరస్కరించిన మూడు సందర్భాలను నేనిక్కడ ప్రస్తావిస్తాను. మొదటిది: వినియోగదారులు చేసిన ఖర్చు గురించి 2017-18లో చేసిన జాతీయ శాంపిల్ సర్వేకు సంబంధించినది. 1950 దశకంలో ప్రముఖ గణాంక శాస్త్రవేత్త పి.సి.మహలనోబిస్ ఈ సర్వే విధానాలను రూపొందించారు. ప్రతీ ఐదు సంవత్సరాలకూ ఒక మారు జరిగే పెద్ద శాంపిల్ సర్వే అది. నిజానికి ప్రపంచంలోనే అతి పెద్ద సర్వే అది. ఐతే అటువంటి సర్వేకు సైతం కొన్ని పరిమితులు ఉండవచ్చు. ఎన్ని పరిమితులు ఉన్నప్పటికీ, అది చాలా విలువైన సమాచారాన్ని వెలికి తీస్తుంది. మన దేశంలోనే గాక విదేశాలలో ఉండే పరిశోధకులకు సైతం కొన్ని తరాల వరకూ ఉపయోగపడే విలువైన సమాచారం దాని ద్వారా లభిస్తుంది. 2017-18 సర్వే భారతదేశంలో పెరుగుతున్న పేదరికం ఎంత దయనీయంగా ఉందో వెల్లడించింది. దాంతో మోడీ ప్రభుత్వం ఆ సర్వే వివరాలను బహిరంగ పరచనివ్వలేదు. అంతేగాక, అటువంటి సర్వేలు ఇకముందు జరగకుండా నిలుపు చేసేసింది. ప్రభుత్వం ఆ వివరాలను తొక్కిపెట్టేలోపే అందులో కొన్ని వివరాలు బైటకొచ్చాయి. వాటిని బట్టి చూస్తే గ్రామీణ భారతంలో రోజుకు తలసరి కనీసం 2200 కేలరీల శక్తిని ఇచ్చే ఆహారాన్ని పొందలేకపోతున్న ప్రజలు 2011-12 నుండి 2017-18 మధ్య కాలంలో 68 శాతం నుండి 78.5 శాతానికి పెరిగారు. ఈ సర్వే వివరాలను చూసి ప్రభుత్వం అప్రమత్తం అయ్యేబదులు ఆ సర్వే వివరాలను మొత్తంగా తొక్కిపెట్టివేయడమే కాకుండా, ఇకముందు ఆ తరహా సర్వేలు అనేవి అసలు జరగరాదని ఆదేశించింది! ఆ సర్వేపై సందేహాలు ఉంటే మళ్ళీ తాజాగా సర్వే జరపమని ఆదేశించి వుండవచ్చు (గతంలో 2009-10 సర్వే కూడా పేదరికం స్థాయి చాలా ఎక్కువగా ఉన్నట్టు వెల్లడిస్తే అప్పటి యుపిఎ ప్రభుత్వం 2011-12లో మళ్ళీ సర్వే జరపాలని ఆదేశించింది). లేదా ఒక నిపుణుల కమిటీని నియమించి ఆ సర్వే వెల్లడించిన విషయాల ప్రభావం ఏమిటో, పరిస్థితులను చక్కదిద్దే మార్గాలు ఏమిటో సూచించమని కోరవచ్చు. కాని మోడీ ప్రభుత్వం ఏకంగా ఆ సర్వే వివరాలనే కప్పిపెట్టింది. తాము చేసే ప్రచారానికి భిన్నంగా ఉండే వాస్తవాల పట్ల ఫాసిస్టు శక్తులు ప్రతిస్పందించే తీరు ఈ విధంగానే ఉంటుంది. నా రెండో ఉదాహరణ ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేకు సంబంధించినది. ఈ సర్వే 2019-21 మధ్య నిర్వహించారు. 2015-16లో జరిపిన 4వ సర్వే నాటికే చిన్న పిల్లలలోను, మహిళలలోను అధికంగా ఉన్న రక్తహీనత 5వ సర్వేలో మరింత తీవ్ర స్థాయికి చేరినట్టు తేలింది. 6 నెలల నుండి 5 ఏళ్ళ లోపు ఉన్న పిల్లల్లో రక్తహీనత 59 నుండి 67 శాతానికి చేరింది. వారిలో ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్త హీనత ఉన్నవారు 30.6 నుండి 38.1 శాతానికి పెరిగారు. స్వల్ప స్థాయిలో రక్తహీనత ఉన్నవారు 28.4 నుండి 28.9 శాతానికి, అంటే స్వల్పంగానే పెరిగారు. ఇక 49 ఏళ్ళ వరకు వయస్సు ఉన్న మహిళలలో రక్తహీనత 53 నుండి 57 శాతానికి పెరిగింది. వారిలో కూడా ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్తహీనత ఉన్నవారి శాతం 28.4 నుండి 31.4 శాతానికి పెరిగింది. మహిళలతో పోల్చితే పురుషులలో రక్తహీనత తక్కువే ఉంది. అయినప్పటికీ, 49 ఏళ్ళ లోపు పురుషులలో రక్తహీనత 23 నుండి 25 శాతానికి పెరిగింది. వారిలో ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రక్తహీనత ఉన్న వారు 5 నుండి 8 శాతానికి పెరిగారు. సగటు రక్తహీనత స్థాయి కన్నా గ్రామీణ ప్రాంతంలో జీవించే పిల్లలు, పెద్దల్లో రక్తహీనత ఉన్నవారి శాతం, తీవ్ర స్థాయిలో ఉన్నవారి శాతం ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలలో దీని తీవ్రత బాగా ఎక్కువగా ఉంది. ఈ వాస్తవాల పట్ల ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? నిపుణులను రంగంలోకి దించి, ఆ వాస్తవాలను నిగ్గు తేల్చి, పెరుగుతున్న రక్తహీనతను అరికట్టేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టడం పోయి, ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మాత్రమూ శ్రద్ధ కనపరచకుండా, ఆ సర్వే నిర్వహించిన అంతర్జాతీయ జనాభా అధ్యయన సంస్థ డైరక్టర్‌ను విధుల నుండి సస్పెండ్ చేసింది (ఆ డైరక్టర్ వెనువెంటనే రాజీనామా చేశారు. రాజీనామా చేయగానే ఆ సస్పెన్షన్ ను రద్దు చేశారు. దీనిని బట్టి సస్పెండ్ చేయడానికి చూపించిన కారణాలు బూటకం అని స్పష్టం ఔతోంది)! వాస్తవాల పట్ల ఫాసిస్టులు ఏ విధంగా ప్రతిస్పందిస్తారు అనేదానికి ఈ ఉదంతం మరో ఉదాహరణ. నా మూడో ఉదాహరణ ప్రపంచ ఆకలి సూచికకు సంబంధించినది. ఆకలి బాగా స్వల్ప స్థాయిలో ఉన్న దేశాలను ఈ సూచిక తయారీకి పరిగణన లోకి తీసుకోరు. 2023కు సంబంధించిన ఆకలి సూచికలో 125 దేశాలకు గాను మన దేశం 111వ స్థానంలో ఉంది. మన పొరుగునే ఉన్న పాకిస్తాన్ 102వ స్థానంలో, బంగ్లాదేశ్ 81వ స్థానంలోను, శ్రీలంక 61వ స్థానంలోను, నేపాల్ 69వ స్థానంలోను ఉంటే మనం మాత్రం 111వ స్థానంలో ఉండడమే కాకుండా ఏటికేడూ ఆ స్థానం ఇంకా దిగజారుతోంది ! ఇంత కలవరపరిచే ఈ నిర్ధారణల పట్ల ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? చిన్నపాటి ఆందోళన కూడా వ్యక్తం చేయలేదు. ఏ పాటి శ్రద్ధా కనపరచలేదు. ఆ నిర్ధారణలను మొత్తంగా తిరస్కరించింది. ఒక కేంద్ర క్యాబినెట్ మంత్రి ఏకంగా హాస్యాస్పదమైన, తెలివితక్కువ వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ ప్రపంచ ఆకలి సూచికను లెక్కించడానికి నాలుగు కొలబద్దలను ప్రాతిపదికగా తీసుకుంటారు. అవి (1) పోషకాహార లోపం, (2) 5 ఏళ్ళలోపు పిల్లల్లో మరణాల రేటు, (3) పిల్లల్లో ఎదుగుదల లేకుండా గిడసబారిపోవడం, (అంటే వయస్సుకు తగ్గ ఎత్తుకు ఎదగకపోవడం), (4) పిల్లల్లో కృశించిపోయే లక్షణం (అంటే ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం). ఆకలి సూచిక లెక్కకు పెద్దవాళ్ళను కాకుండా పిల్లల పరిస్థితినే అతిగా లెక్కలోకి తీసుకున్నారన్న ప్రభుత్వ వాదన కాస్సేపు సరైనదే అనుకుందాం. కాని, తక్కిన ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో పిల్లల పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నదన్న చేదు వాస్తవాన్ని ఆకలి సూచిక వెల్లడిస్తోంది. దానిని ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయలేం. అటువంటప్పుడు ప్రభుత్వం చెప్పే సాకుల ప్రాతిపదికన ప్రపంచ ఆకలి సూచిక నిర్ధారణలను తోసిపుచ్చడం ఏ మాత్రమూ తగదు. ఇంతకూ సదరు మంత్రిగారేమని శలవిచ్చారు? రోజంతా ప్రయాణంలో ఉన్నందువల్ల తానూ ఆకలిగా ఉన్నానని, ఒకవేళ ఎవరైనా ఫోను చేసి అడిగితే ఆ విషయాన్నే చేప్పేదానినని, అప్పుడు తానూ పోషకాహార లేమితో బాధపడుతున్న వ్యక్తిగానే లెక్కించబడతానని ఆమె అన్నారు. ఆకలి సూచికను లెక్కించడానికి మన దేశంలో 3000 మంది నుండి మాత్రమే వివరాలు సేకరిస్తారు గనుక ఆ సూచిక నిర్ధారణలను పట్టించుకోనక్కరలేదని అమె అన్నారు. ఈ సందర్భంలో మూడు విషయాలను స్పష్టం చేయాలి. ప్రపంచ ఆకలి సూచికను లెక్కించడానికి ఉపయోగించే కొలబద్దల్లో పోషకాహార లభ్యత అన్నది ఒక్క కొలబద్ద మాత్రమే. పైగా పోషకాహార లేమిని లెక్కించడానికి కేవలం వ్యక్తులు చెప్పినదాన్నే కాకుండా అధికారికంగా ప్రభుత్వాలు రూపొందించే సమతుల్యాహార లభ్యత గణాంకాలను కూడా లెక్కలోకి తీసుకుంటారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక వినిమయదారుల ఖర్చు తీరుతెన్నులను సేకరించే విధానానికి స్వస్తి చెప్పింది. కనుకనే నేరుగా కొంతమందిని కలిసి వారినుండి వివరాలు సేకరించవలసిన అగత్యం ఏర్పడింది. గత కొన్నేళ్ళుగా ప్రపంచ ఆకలి సూచికలో మన స్థానం అధమ స్థాయిలో ఉంటోంది. అది కూడా దిగజారుతూ వస్తోంది. ఒకవైపు ఆకలి తీవ్రత, ఆకలిగొన్నవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతూ వుండడం, మరొక వైపు మన జిడిపి నానాటికీ పెరుగుతూ వుండడం–ఈ రెండు ధోరణులూ ఏక కాలంలో వ్యక్తం ఔతున్నాయి. ఈ ధోరణి నయా ఉదారవాద విధానాలతోబాటు కానవస్తోంది. ఈ ఫాసిస్టు శక్తులు అధికారం లోకి రాకముందు నుండీ ఇదే ధోరణి ఉంటూ వచ్చింది. వాళ్ళు అధికారంలోకి వచ్చాక ఆ ధోరణి మరింత ముదిరింది. కొందరు వ్యక్తుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించడం వల్ల ఈ ఆకలి సూచికను మంత్రిగారు తప్పుబట్టారు. వినిమయదారుల సర్వేకు బిజెపి ప్రభుత్వం స్వస్తి చెప్పింది గనుకనే ఆ వ్యక్తిగత సర్వే అవసరమైంది. పైగా బిజెపి అధికారంలోకి రాకముందు నుండీ ఆకలి సూచికలో మన స్థానం దిగజారుతూ వస్తోంది. అందుచేత మంత్రిగారి వాదన చెల్లదు. పైగా, ఈ సూచికను రూపొందించడం కోసం అన్ని దేశాల్లోనూ వ్యక్తుల నుండి సమాచారం సేకరిస్తున్నారు. చాలా దేశాల్లో మనకున్న గణాంక వ్యవస్థ వంటి పటిష్టమైన వ్యవస్థలు లేకపోవడమే దానికి కారణం. ఇక మన స్థానం దిగజారిపోవడం అనే ధోరణి వ్యక్తుల నుండి సమాచారం సేకరించే పద్ధతిని అనుసరించక ముందునుంచీ కనిపిస్తూ వుంది. ఒకవక్క మన జిడిపి పెరుగుతున్నప్పటికీ, పలు సంస్థలు వేర్వేరు ఆధారాల ప్రాతిపదికలను ఉపయోగించి రూపొందించిన సూచికలు మన దేశంలో పోషకాహార లేమి ఎక్కువగా ఉన్నదని, పైగా నానాటికీ అది మరింత ఎక్కువగా పెరుగుతోందని సూచిస్తున్నాయి. ఈ వాస్తవాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలి. మన దేశాన్నేలుతున్న ఫాసిస్టు తరహా ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ ఆ సూచికల నిర్ధారణలను తిరస్కరిస్తోంది. తద్వారా తన అసలు స్వభావాన్ని బైటపెట్టుకుంటోంది. ఈ ధోరణి ఇదేవిధంగా కొనసాగితే, మన దేశంలో చాలా శ్రద్ధతో పలు దశాబ్దాల కృషితో నిర్మించుకున్న గణాంక వ్యవస్థను ఈ ప్రభుత్వం అతి త్వరలోనే నాశనం చేయకమానదు.

## నూజివీడు ఆసుపత్రిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం



నూజివీడు, అక్టోబర్ 31, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్రంలోని నంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చింతలపూడి నియోజకవర్గ లింగపాలెం మండలం పాశ్చ్యా పురం గ్రామానికి చెందిన చోదగిరి మాణిక్యం (55) ఎడమ కాలుకు ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ఏ వి ఆర్ మోహనరావు మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే మేక ప్రతాప్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనంలో, అన్ని విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులను నియమించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో నిర్మించిన భారీ ఆపరేషన్ థియేటర్లు, బ్లడ్ బ్యాంక్, లేబరేటరీ, ప్రత్యేక గదులతో సకల సౌకర్యాలు ప్రజల కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్కరూ ఇకమీదట మెరుగైన వైద్య సేవల పేరుతో విజయవాడకు తరలి వెళ్లే పరిస్థితులు ఉండవన్నారు. నూజివీడు ఆసుపత్రిలోనే అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ నరేంద్ర సింగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింహం ఈజ్ బ్యాక్ అంటున్న వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31:స్కిలెవలప్మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు కు మధ్యంతర బెయిల్ మంజూరైంది. నాలుగు వారాల పాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ను హైకోర్టు మంజూరు చేసింది. న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తీర్పు వెల్లడించారు. రూ.లక్ష చొప్పున పూచీకత్తు, ఇద్దరు ష్యూరిటీలు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించి. తనకు నచ్చిన ఆస్పత్రిలో సొంత ఖర్చులతో చికిత్స పొందాలని. సరెండర్ అయ్యే సమయంలో చికిత్స, ఆస్పత్రి వివరాలను సీల్డ్ కవర్లో జైలు సూపరింటెండెంట్కు సమర్పించాలని హైకోర్టు సూచించింది.అనారోగ్య కారణాలరీత్యా చికిత్స నిమిత్తం మధ్యంతర బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ పూర్తిచేసిన హైకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. నవంబర్ 10న రెగ్యులర్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏసీబీ కోర్టు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబర్ 9న నంద్యాలలో చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. దీంతో చంద్రబాబును రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. గత 52 రోజులుగా ఆయన జైలులో ఉన్నారు. తాజాగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో చంద్రబాబు సాయంత్రం విడుదల అవుతున్న సందర్భంగా ఆనందపురం వేములవలస ఉపసర్పంచ్ టీడీపీ యువనాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ అరచేత్తో సూర్యుడు వెలుగును ఆపలేరు అలాగే అక్రమ అరెస్టులతో బాబు గెలిపిన ఆపలేరు ఈ కక్ష్య పూర్వక రాజకీయాలు మన రాష్ట్రానికి దేశానికి కూడా మంచిది కావు న్యాయపద్ధంగా ప్రజల్లో ఉండే పోరాడితే తెలుస్తుంది ప్రజల బలమైన ప్రజలు నిలబడ్డారు రానున్న ఎన్నికలు దగ్గరగానే ఉన్నాయి అవి వచ్చినప్పుడు ప్రజలు నిలబడ్డారు నిలబడ్డారో కచ్చితంగా తెలుస్తుంది.

## చంద్ర బాబుకి బెయిలు మంజూరు కావడం ఆనందదాయకం



రాజుపాలెం– ప్రజాపాలన :ప్రభుత్వం అక్రమ కేసుల్లో ప్రతిపక్ష నాయకులను ఇరికించి రాక్షస ఆనందం పొందుతుందని జనసేన పార్టీ రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి వ్యాఖ్యానించారు.అనేక సందర్భాల్లో ప్రజలకు చేరువవుతున్న పవన్ కళ్యాణ్ గారిని కూడా ప్రభుత్వం నిలువరించేందుకు ప్రయత్నం చేయడం సిగ్గు చేటు అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అరెస్టు చేసి ప్రజా గొంతుకను నిలువరించే ప్రయత్నం చేయడాన్ని ప్రజాస్వామ్యం హర్షించదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసే విధంగా జనసేన పార్టీ – తెలుగుదేశం పార్టీలు ప్రభుత్వంపై సమిష్టి గా పోరాటం కొనసాగిస్తామన్నారు.

## సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కు మధ్యంతర బెయిల్ మంజూరు అవడంతో పోరుమామిళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ 101 కొబ్బరికాయ కొట్టి తన మొక్కుబడిని తీర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల తెలుగు తమ్ములందరూ తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం అభ్యర్థి బొజ్జ రోషన్న ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సర్కిల్లో భారీ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సర్పంచ్ యనమల సుధాకర్, మాజీ సర్పంచ్ ఇమాం హుస్సేన్, చెరుకూరి చెన్నా రాయుడు, చెరుకూరి వెంకటసుబ్బయ్య, సెట్టె వెంకటసుబ్బయ్య,కొండా కృష్ణారెడ్డి,ప్రొఫెసర్ బాష,భైరవ ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, మస్తాన్, షరీఫ్, బాలాజీ, కరీముల్లా, సెట్టెం, ప్రసాద్ వెంకటరెడ్డి, అన్వర్ భాష, రంతుల,షేక్ హుస్సేన్, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణుల విజయోత్సవం




నూజివీడు, అక్టోబర్ 31, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ పై విడుదల కావడాన్ని టిడిపి శ్రేణులు స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాన్ని చేశారు. జై చంద్రబాబు, జోహార్ ఎన్టీఆర్ వంటి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నీతి నిజాయితీ ఏనాటికైనా గెలుస్తాయని, అందుకు చక్కని ఉదాహరణగా చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడమేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా అవినీతి మరక అంటని చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావడం ఖాయమన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో రానున్న సాధారణ ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబును ఉంచిన రాజమండ్రి సెంట్రల్ జైల్ కే జగన్ ను పంపుతామన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం..




పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 31 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో ఈరోజు 104వ దినోత్సవం అరండల్ పేట ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండాను ఘనంగా ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదట కార్మిక సంఘం ఏఐటీయూసీ అని దేశంలో కార్మిక వర్గాన్ని ఒక తాటి మీద తీసుకొచ్చి ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఏఐటియుసికే దక్కుతుందని ఆయన అన్నారు స్వతంత్రానికి పూర్వం స్వతంత్ర అనంతరం కార్మిక చట్టాలు చేసి వాటిని అమలు కు పోరాటాలు చేసిన ఘనమైన చరిత్ర ఏఐటీయూసీ కే దక్కుతుందని .నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు పైన కార్మిక వర్గం పోరాటాలకి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు నరేంద్ర మోడీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ఉన్న 44 కార్మిక చట్టాలను గాను 29 చట్టాలను రద్దుచేసి మిగిలిన వాటిని లేబర్ కోడ లు చేయటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు రానున్న కాలంలో కార్మిక వర్గం హక్కుల కోసం ఏఐటిసి నిరంతరం పోరాటం చేస్తుందని దేశ సంపదను కాపాడేందుకు కార్మిక సంఘాలు ఒక తాటి మీదకు రావాలని ఆయన పిలుపునిచ్చారు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఏఐటియుసి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని దేశ సంపద ను ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టే విధానాన్ని విడనాడాలని ఆయన అన్నారు .ఏ ఐ టి యుసి వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ఘనంగా ర్యాలీ జెండాలను ఎగరవేయడం జరిగిందని అన్నారు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీన ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలను నరసరావుపేటలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కార్మికులందరూ జిల్లా వ్యాప్తంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ సిపిఐ కార్యదర్శి సత్యనారాయణ రాజు అంగన్వాడి టీచర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు జే హెల్దా ఏఐటియుసి నాయకులు జక్రం దేవిడ్ దీనమ్మ ఎస్కే చిన్న జాన్ సైదా గౌస్ బ్రహ్మయ్య నాగేశ్వరావు అంజి బాలకృష్ణనాగరాజు విజయ్ కుమారి హసీనా విజయలక్ష్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సింహ గర్జన అతి త్వరలో: టీడీపీ వానపల్లి ముత్యాలరావు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31: బాబుకి మధ్యంతర బెయిల్ రావడం ఎంతో సంతోషకరమైన విషయం, కక్ష సాధింపుగా ఎన్నో కుట్రలు కుతంత్రాలతో బాబు నీ జైల్లో పెట్టినప్పటికీ ఆయన మీద ఉన్న అభిమానం చేరుగిపోనిధి జైల్ ఉన్న అన్నినల్లు నాయకులు కార్యకర్తలు అనేక విధాలుగా నిరసనల వెల్లువెత్తాయి తెలుగుదేశం సింహగర్జన వినపడే సమయం దగ్గరలోనే ఉన్నది అని ఈది సూచిక అని అర్థం చేసుకోవాలి అని ఉదయించే సూర్యుని ఆపలేము అస్తమించే సూర్యుని ఆపలేము అలాగే బాబు వేగాన్ని కూడా ఇకనుంచి తట్టుకోలేరు అని విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం గంభీరం పంచాయితీ మాజీ సర్పంచ్ టిడిపి వానపల్లి ముత్యాలరావు పేర్కొన్నారు

# జబర్దస్త్ నటుల సందడి



నూజివీడు, అక్టోబర్ 31, ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో బుర్రి సుధాకర్ దర్శకత్వంలో నిర్మాణంలో ఉన్న కాల గమనం తెలుగు చలనచిత్ర షూటింగ్ సందర్భంగా జబర్దస్త్ టీవీ నటులు మంగళవారం సందడి చేశారు. పల్లె వాతావరణంలో ఓ యదార్ధ గాధకు దృశ్య రూపంగా కాలగమనం అనే తెలుగు చలనచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు దర్శకుడు సుధాకర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించే రీతిలో నవరసాలను మేళవిస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ గ్రామీణ నేపథ్యంలో ఓ గొప్ప చిత్రాన్ని నిర్మించి దర్శకత్వం వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వర్తమాన దర్శకుడు సుధాకర్ వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జబర్దస్త్ తాగుబోతు నటుడు రాజమౌళి మాట్లాడుతూ ఈ చిత్రంలో నటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్టోరీ లైన్ వినగానే షూటింగుకు ఓకే చెప్పినట్లు తెలిపారు. తాను తాగుబోతు పాత్రలతో తెలుగు ప్రజలందరికీ సుపరిచితమైన మాట వాస్తవమేనని, కేవలం నవ్వించేందుకు, అందరి ఆదరాభిమానాలు పొందేందుకు మాత్రమే తాను తాగుబోతు పాత్రలు చేస్తున్నానని అన్నారు. తన పాత్రలలో మద్యం సేవించి చనిపోయే వ్యక్తుల గురించి లిక్కర్కు లివర్కు మధ్య జరిగిన యుద్ధంలో ఓటమిపాలైనట్లు తాను చెప్పిన డైలాగు అందరికీ తెలుసు అన్నారు. ఈ డైలాగు ద్వారా లిక్కర్ వ్యసనం మానుకోకపోతే లివర్ పాడు కావడమే కాక జీవితమే వ్యర్థంగా మారిపోతుందని, చివరికి ప్రాణాలు కోల్పోతారనే సందేశం అందించానని వివరించారు. సమాజానికి తాను చెప్పేది ఒక్కటేనని.... క్రమశిక్షణతో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలి కానీ, వ్యసనాలకు గురై జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు. జబర్దస్త్ లో నటించిన సీనియర్ నటీనటులు పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి , అలాగే కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా డాక్టర్ శ్రీమతి తానేటి వనిత గెలిచి ఉప ముఖ్యమంత్రి కావాలని,అలాగే జగనన్న కోరిక మేరకు 175 స్థానాలలో 2024 ఎన్నికల్లో విజయం సాధించాలి అని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు%ఊ% రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోటరామకృష్ణ, మరియూ కొవ్వూరు మండల వై.సి.పి అధ్యక్షులు సుంకర సత్యనారాయణలు,పాల్గొన్నారు.



















## త్యాగాలతో ఏఐటీయూసీ ఆవిర్భావం

ప్రజాపాలన ప్రతినిధి పోరుమామిళ్ల:ఎందరో విప్లవ అమరవీరుల ప్రాణ త్యాగాలతోఏఐటీయూసీఆవిర్భావం జరిగిందని వారందరి అడుగులో అడుగువై ముందుకు సాగాలని పోరుమామిళ్ళ ఎస్సై మల్లికార్జున రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ లు పేర్కొన్నా రు.ఏఐటీయూసీ 104 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోరమామిళ్ల పట్టణంలో నీ గాంధీ బొమ్మ, ఆటో స్టాండ్, హమాలి , సివిల్ సప్లై హమాలీ,ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో ఏఐటీయూసీ జెండాలు ఎగుర వేసి ప్రాణ త్యాగదనులకు ఘనం గా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారుమాట్లాడుతూఆటోకార్మికులు , తోపుడు బండ్లు,హమాలి, భవన నిర్మాణ లో పని చేస్తున్న కార్మికులు నిత్యంకత్తిమీదసాములాంటిజీవనం గడుపుతున్న కార్మికులకుటుంబాలు సంతోషంగా ఉండాలని,మీరుజాగ్రత్త లుతీసుకోవాలన్నారు.దేశంలోగర్విం చదగ్గ గొప్ప చరిత్ర కలిగిన కార్మిక సంఘంఏఐటియూసిఅన్నారు.భారత దేశంలో మొట్టమొదటికేంద్రకార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలోపురుడుపోసుకున్నదన్నారు. మొదటిప్రపంచయుద్ధం జరుగు తున్నరోజులలోకార్మికులరక్తతర్పణం నుండి ఏఐటీయూసీఆవిర్భవించింద న్నారు.భారత దేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని ముందుగానే అడిగిన కార్మిక సంఘం,పోరాటాల ద్వారా అనేక చట్టాలను తీసుకు వచ్చిన సంఘం 8 పని గంటలు సాధించుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు కేశవ, సుబ్బారెడ్డి ,జకొబ్,, చెన్నయ్య , ఏఐటీయూసీనాయకులు మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, చెన్నయ్య,, పీరయ్య, ,అద్బుల్ ఖాదర్,చంద్ర, నాగేష్, గురప్ప, ఆంథోనీ, సఫా, విశ్వాసము, ఖాసింబి, షాహిదా,,శ్రీను,పాల్గొన్నారు.

## భారతదేశ శక్తి భారతీయుల ఐక్యతలోనే ఉంది: డైట్ ప్రిన్సిపాల్ ఇయాల సుధాకర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31:భారతదేశ శక్తి భారతీయుల ఐక్యతలోనే ఉందని డైట్ ప్రిన్సిపాల్ ఇయాల సుధాకర్ అన్నారు భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల ఐక్యంతో పోరాటం చేయడం వల్లనే స్వరాజ్యం సిద్ధించిందని, దేశం అభివృద్ధితో ప్రగతి పథంలో పయనించాలంటే అందరి ఐక్యత అవసరమని అన్నారు నేటి సమాజంలో కుల, మత, వర్గ, ప్రాంతీయ, రాజకీయ విద్వేషాలతో అనైక్యతకు బీజాలు పడుతున్నాయని, వాటిని కూకటి వేళ్ళతో పెకలించి ఐక్యత సాధించే బాధ్యత యువతరం పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు అధ్యాపకులు ఐక్యత ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఏ. గౌరీ శంకర్రావు, వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు జే. మాధవి, ఎం. మహాలక్ష్మి, పి. హరిణి, బై జ్యూస్ జిల్లా నోడల్ అధికారి సత్య మహేష్ తదితరులు పాల్గొన్నారు

## గతుకుల రోడ్డులో ప్రజల బతుకులు

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31:విశాఖ జిల్లా, భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం, బంటుపల్లి గ్రామపంచాయతీ, పరిధిలో ఉన్న రోడ్డులో నిత్యం సమస్యలు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు స్పందనలో జాయింట్ కలెక్టర్కు కంప్లీట్ చేసిన తర్వాత 8 లక్షలు ఎస్టిమేట్ వేసి పని మరిచారు, వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు కూర్చి మీద కూర్చోకుండా ప్రజల పట్ల కొద్దిగా చూడండి, పని చేస్తాను అన్న వాడిని చెయ్యనివ్వరు చేస్తాను అన్న పనిని శంకుస్థాపన చేసి ఆపేస్తారు ఫోటోకి ఫోజులు కోసం ఐతే స్టూడియో చుట్టూ తిరగండి మా భాధ అర్థం ఐతే ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డును బాగు చేస్తారని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యవసాయ అధికార వరి పొలాలను సందర్శించిన ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం సింగనబంద మరియు దాకమర్రి గ్రామాల్లో , అనకాపల్లి ఆర్ ఏ ఆర్ఎస్ శాస్త్రవేత్తలు, జిల్లా వనరులు కేంద్ర అదనపు సంచాలకులు సిహెచ్ సుబ్రమణ్యం, భీమిలి మండల వ్యవసాయ అధికారి వరి పొలాలను సందర్శించడం జరిగింది.దీనిలో భాగంగా ప్రస్తుత వాతావరణంలో వరి పంటను తెగులు మరియు పురుగుల నుండి సంరక్షించేందుకు తెగులు మరియు పురుగు మందులు తగిన మోతాదులో వాడాలని సూచించారు .అలాగే వరి రకం ఎం టి యు -1121, సాంబ మసూరి లో అధికం గా పాముపొడ తెగులు,అగ్గితెగులు గుర్తించారు నివారణకు గాను హెక్సాకొనాజోల్ 400 యం యల్ మందును 1 ఎకరాకి పిచికారి చెయ్యాలని ,అలాగే సుడిదోమ పురుగుకుగాను ఎసిఫేట్ 300 గ్రాములు మందును 1 ఎకరానికి పిచికారి చెయ్యాలని ,ఆకుముడత పురుగు గుర్తినట్లైతే కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 300 గ్రాములు మందు 1ఎకరానికి పిచకారి చెయ్యాలని తెలిపిరి. .సాంబామసురి రకం లో అగ్గితెగులు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు .దీని నివారణ కొరకు ట్రైసైకిలోజోల్ 400 యం యల్ మందును ఎకరానికి పిచాకారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఆర్ఎఫ్ శాస్త్రవేత్తలు డా.విశాలాక్షి,శిరీష, వ్యవసాయ అధికారి బి.శివ కోమలి, డి ఆర్ సి ఏవో సిహెచ్.సురేశ్ , వ్యవసాయ సహాయకులు ఎల్. హరీష్ మరియు డీ.భాగ్య రేఖ, రైతులు పాల్గొన్నారు.

# జనహోరు...పసుపు జోరు...

**చంద్రబాబుకు మద్దతుగా రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు**

**బెయిల్ రాకతో నియోజకవర్గంలో కార్యకర్తల కోలాహలం**

**సింహం బయటకొచ్చింది... సమరానికి సిద్ధమంటూ... నినాదాలు**

**డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పసుపు జెండాలతో హోరెత్తిన కార్యకర్తలు**

**పోటెత్తిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 31 (ప్రజా పాలన ప్రతినిధి.): తప్పుడు కేసు పెట్టి అక్రమంగా అరెస్టై 52 రోజులుగా జైల్లో ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు బెయిల్ రావడంతో నరసరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా కార్యకర్తల్లో ఆనందం హోరెత్తింది.రాజకీయ కక్షతోనే కేసు పెట్టి జైల్లో పెట్టించారన్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నిజం గెలిచిందని, అందుకే బెయిల్ వచ్చిందని,త్వరలో కేసు కూడా కొట్టేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.బెయిల్ వచ్చిన సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా కార్యకర్తల సంబరాలు హోరెత్తాయి.యువత ర్యాలీగా రోడ్డెక్కారు.చంద్రబాబుకు మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు హోరెత్తారు.పసుపు జెండాలు చేతబట్టి సింహం బయట కొచ్చింది...సమరానికి సిద్ధం కండి అంటూ నినాదాలు చేశారు.వేలాదిగా తరలి వచ్చిన యువతతో పట్టణం మొత్తం పసుపుమయమైంది.టపాసులు కాలుస్తూ,మిఠాయిలు పంచుతూ సంతోషం పంచుకున్నారు.బెయిల్ వస్తుందని తెలిసే,మద్యం పేరుతో మరో తప్పుడు కేసు వేసి అరెస్టు చేసేందుకు కుట్ర చేస్తున్నారని డా.చదలవాడ మండిపడ్డారు. బెయిల్ నేపథ్యంలో సీఐడీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ అందుకు నిదర్శనం అన్నారు.జగన్ రెడ్డి తిక్క నిర్ణయాలు,తల తిక్క వ్యవహార శైలితో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు.నిజం ఎప్పటికైనా గెలుస్తుందనడానికి నేడు చంద్రబాబు బెయిల్ నిదర్శనమని పేర్కొన్నారు.చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నించారన్నారు.న్యాయం జరగడం ఆలస్యం కావొచ్చేమో గానీ,గెలవడం తధ్యమన్నారు. నాలుగు వారాల పాటు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయడాన్ని ధర్మానికి దక్కిన తొలి విజయంగా ఆయన అభివర్ణించారు.కోట్లాది మంది ప్రజల దీవెనలు చంద్రబాబుకు తోడుగా ఉన్నాయన్నారు.త్వరలోనే సర్వోన్నత న్యాయస్థానంలో చంద్రబాబుకు సానుకూలంగా తీర్పు వెలువడి,కడిగిన ఆణి ముత్యంలా మన మధ్య మెరుస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.స్కిల్ డెవలప్మెంట్లో ఎటువంటి అవినీతి జరగలేదని, కేసులో పస లేదని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారన్నారు.ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు సర్వోన్నత న్యాయస్థానం నుండి నిర్దోషిగా బయటకు వస్తారని డా??చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు,కడియాల రమేష్, బండారుపల్లి విశ్వేశ్వరరావు,డాక్టర్ కడియాల లలిత్,కుమ్మేత కోటి రెడ్డి,వాసిరెడ్డి రవి,కొల్లి బ్రహ్మయ్య, మన్నన్ షరీఫ్,మాబు,కొట్ట కిరణ్, ఇండ్లమూరి రామారావు,వనమా శివ,మాజేటి వెంకటేష్,గట్టుపల్లి సత్యనారాయణ,శీలు బాబురావు, గాడిపర్తి సురేష్,మందలపు వెంకట్ రత్నం,మొహమ్మద్ రఫీ,సికినం అమర్నాథ్,చింతిరాల బాలు, కొవ్వూరి బాబు,నాగుర్, సుభాని, బంగారం, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజాసంఘాల నాయకులు



బద్వేల్: ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ పట్టణంలో సిద్ధవటం రోడ్ లో కమలమ్మ కాలనీలో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంఅభివృద్ధికి గాను 20 లక్షల రూపాయలు నిధులను నిధులు కేటాయించినందుకు గాను కూడా అడ్డచైర్మన్ శ్రీ సింగసాని గురు మోహన్ కి మరియు బద్వేలు శాసన సభ్యురాలు శ్రీమతి డి సుధా కి డాక్టర్ ప్రజాసంఘాల నాయకులు అందరూకృతజ్ఞతలు తెలియజేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్లో లేకపోవడం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించటం జరుగుతుండడం వలన ఇదే విషయాన్ని గౌరవ శాసనసభ్యులు శ్రీమతి డి సుధా కి దృష్టికి తీసుకుపోవడం వలన 15 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారు ఆ నిధులతో కొంతవరకు ప్రహరీ కూడా నిర్మించడం జరిగింది మిగతా ప్రహరీకి అభివృద్ధికి సంబంధించి ఇదే విషయాన్ని కడవ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సింగసాని గురు మోహన్ ని నిధులు కేటాయించమని అభ్యర్థిగా బద్వేల్ అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి రెండు కోట్ల రూపాయలను ఆయన శాంక్షన్ చేస్తూ అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం అభివృద్ధి గాను 20 లక్షల రూపాయల కేటాయించడం హర్షించదగ్గ విషయమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు నిజంగా తన నిధుల నుంచి 20 లక్షల రూపాయలు కేటాయించడం ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలను గౌరవించినట్లని వారు తెలిపారు ఆయన సహృదయానికి అభివృద్ధిలో భాగస్వామ్యానికి స్వాగతిస్తూ ఆయననుబద్వేల్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల నాయకులంతా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ తరఫున పనిచేస్తున్నారని ఇది నిధుల కేటాయింపు సామాజిక సాధికారతకు సూచికని ఎప్పుడు ఇది అణగారిన జనం ప్రభుత్వమని ఈ ప్రజా పరిపాలనను అందరు ఆదరించాలని కోరారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు అందరికీ ఈ భవనం అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఈ భవనం ఉపయోగం లోకి వస్తే చాలామంది పేద ప్రజలు శుభకార్యాలకు ఉపయోగించుకు నేటువంటి అవకాశం ఉంటుందని అలాగే ప్రభుత్వము మరియు ప్రభుత్వ సభలు సమావేశాలకు అనువుగా ఉంటుందని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకొని నిధులను కేటాయించడం అంబేద్కర్ భవనం అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వానికి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి డి సుధా గారికి అలాగే కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సంస్థ నుండి 20 లక్షల రూపాయల కేటాయించిన సంస్థ చైర్మన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

## స్కీమ్ వర్కర్లందరిని ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000/- ఇవ్వాలి



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్: 31-10-2023వ తేది అనగా మంగళవారం నాడు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడి ల సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ...... అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, స్కీంలన్నింటిని సంస్థాగతం చేసి స్కీమ్ వర్కర్ల అందర్నీ రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- వేలు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, స్థూల జాతీయ ఉత్పత్తిలో 3 శాతం ఆరోగ్యానికి ఆరు శాతం విద్యకు ఖర్చు పెట్టాలని, అవసరమయ్యే నిధుల సమీకరణకు అత్యంత ధనికుల పై అదనపు పన్నులు వేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణకై తమ ఉద్యోగాల పర్మినెంట్ కోసం, కనీస వేతనం 26 వేల అమలు కోసం, నూతన విద్యా విధానం రద్దు తదితర సమస్యల పరిష్కారం కొరకు రానున్న కాలంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని సమరశీల ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, అంగన్వాడి వర్కర్స్ఏహెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె.సుభాషిని, ప్రధాన కార్యదర్శి ఆర్. హుస్సేనమ్మ,నాయకురాళ్లు విజయమ్మ,అరుణకుమారి,టి.సుజాత,పి.సుజాత,కృష్ణవేణి, సులోచన,రాజేశ్వరి,శ్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎన్ లో వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుక




నరసాపురం, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా మంగళవారంస్థానిక వై.ఎన్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్1,2 యూనిట్ల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుక నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ అఖండ భారతావనిని ఒక్కటి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ అని ఆయన చిన్న చిన్న సంస్థానాలను విలీనంచేసి దేశాన్ని ఒకే త్రాటిక్రిందకు తీసుకొచ్చిన ఘనత పటేల్ కు దక్కుతుందని అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత రాజ్యాంగంలో ప్రాధమిక హక్కులను పొందుపరచే సమయంలో అడ్వైజరీ కమిటీ ఛైర్మనుగా ఉండి వాక్ స్వాతంత్రహక్కు, భారతంలో ఎక్కడికైనా ప్రాయాణించే హక్కు, మనకు నచ్చిన వృత్తిని స్వీకరించే హక్కు, మన హక్కుల సాధనకోసం సంఘాలుగా ఏర్పడే హక్కు వంటి వాటిని పొందుపరచడం ద్వారా నేడు మనం సమాజంలో స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామని అన్నారు. హెచ్ఆర్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలకు గుర్తుగా నర్మదానది తీరాన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన182 మీటర్ల పటేల్ ఐక్యతా ప్రతిమను నిర్మిచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబు, సంస్కృత విభాగ హెడ్ డాక్టర్. కె.వి.ఆర్.బి.వరలక్ష్మి, తెలుగు విభాగ అధిపతి యర్రంశెట్టి వేంకటేశ్వరరావు, సి. హెచ్.సాయికృష్ణ, ఇంగ్లీష్ హెడ్ సిహెచ్ సోమేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# తప్పులతడకగానే ఓటర్ల జాబితా!




మచిలీపట్నం అక్టోబర్ 31 ప్రజాపాలన: మచిలీపట్నం అసెంబ్లీ నియో జకవర్గంలో ఓటర్ల జాబితా తప్పుల తడకగానే ఉన్నాయి. ముసాయిదా జాబితాల్లో సవరించాల్సిన ఓటర్ల పేర్లు పెద్ద సంఖ్యలో ఉండగా 13091 అభ్యంతరాలు వివిధ దశల్లో పెండింగ్ ఉండిపోయాయి. నియోజకవర్గం ఓటర్ల జాబితాలపై టీడీపీ నేతలు హైకోర్టులో పిటిషన్ను దాఖలు చేయడంతో పాటు ఎన్నికల కమిషనర్ను కలిసి వినతి పత్రం అందజేసిన సంగతి తెలిసిందే. ఓటర్ల జాబితాల్లో వేల సంఖ్యలో తప్పులు చోటుచేసుకున్నాయని టీడీపీ నేతలు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో 28403 అభ్యంతరాలను ఎన్నికల అధికారికి పలువురు దాఖలు చేశారు. అభ్యంతరాలపై బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి 12102 ఓట్లను సరిచేశారు. 16301 అభ్యంతరాలు సరిచేయాల్సి ఉంది. ఓటర్ల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించారు. పెండింగ్గా ఉన్న దరఖాస్తులను 2023 డిసెంబరు 26లోగా సరిచేయాల్సి ఉంది. 2023 ఏప్రిల్ 15 నుంచి అక్టోబరు 30లోగా మృతి చెందిన ఓటర్ల పేర్లు తొలగించాల్సి ఉంది. డిసెంబరు 9లోగా దరఖాస్తు చేసుకున్న కొత్త ఓటర్లను చేర్చ వలసి ఉంది. ఓటర్ల జాబితా సరిచేయాల్సిన బాధ్యత బీఎల్ ఓలదే. డోర్ నెంబర్లు లేని ఓటర్ల పేర్లు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. ఒకే కుటుంబంలోని కొందరి పేర్లు ఒక పోలింగ్ కేంద్రంలో పేర్లు వేరొక పోలింగ్ కేంద్రంలో ఉన్నాయి. వీటిని నవరించాల్సి ఉంది. ఓటర్ల పెండింగ్ జాబితాల్లో ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన వాణికి పెడన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు, ముడ వీసీ రాజ్యలక్ష్మి సహాయకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై అప్పటి ఆర్డీవో కిషోర్ సెలవులోకి వెళ్లటంతో డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డిని ఇన్చార్జి ఆర్డీవోగా నియమించారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలు 202కి, ఓటర్ల సంఖ్య 192000కి పెరిగింది. తుది జాబితా వచ్చేలోగా మరిన్ని మార్పులు, చేర్పులు జరగనున్నాయి.

## టపాసులు పేల్చి మిఠాయిలు పంచి పెట్టినతెదేపా శ్రేణులు



జగ్గయ్యపేట అక్టోబర్ 31 ప్రజా పాలన ప్రతినిధి చం ద్రబాబు నాయుడు విడుదల నేపథ్యంలో పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆ ధ్వ ర్యంలో పార్టీ శ్రేణులు భారీ సంబరాలకుచేసుకున్నారు ఈ సంబరాల్లో భాగంగా చంద్రబాబు బంగారు కొట్ల సెంటర్ వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ బారీ ర్యా లీగా వచ్చి అన్న నందమూరి తారక రామారావు విగ్ర హానికి పూలమాలలు వేసిన అనంతరం కమల సెంట ర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి భారీ స్థాయిలో టపాసు లు కాల్చి, స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు జరిపారుఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు నెట్టెం శ్రీ రఘురామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ హోదాలలో పదవులు ఉ న్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

## డిసెంబర్ చివరికి టిడ్కో ఇళ్ల పంపిణి:సామినేని వెంక ట కృష్ణ ప్రసాద్ బాబు



జగ్గయ్యపేట అక్టోబర్ 31 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణం,బలుసుపాడు రోడ్డు నందు తుది దశకు చేరుకు న్న టిడ్కో ఇళ్ల పనులను మంగళవారం నాడు మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,టిడ్కో అధి కారులతో కలిసి యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పరిశీలించారుఈ సందర్భంగా ప్ర సాద్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులపై భారం మోపుతూ ఎన్నికల ముందు అరకొరగా టిడ్కో ఇళ్లను చేపట్టింది అని అన్నారు. అంతేకాకుండా టి డ్కో ఇళ్ల నిర్మించడానికి సేకరించిన భూ యజమాను లకు,ఎల్ అండ్ టి సంస్థకు కూడా పేమెంట్ చెయ్యని పరిస్థితి ఏర్పడిందన్నారు.నేడు మన జగనన్న ప్రభు త్వం వచ్చాక భూ యజమానులకు,ఎల్ అండ్ టి సం స్థకు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిల ను పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వ అసమర్థ వల్లనే ఈ జాప్యం జరిగిందని దీనిని ప్రజలం దరూ గమనించాలన్నారు.ఏది ఏమైనా మూడు దశ ల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు అందిస్తా మని చెప్పారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మ న్ తుమ్మల ప్రభాకర్,కౌన్సిలర్లు వట్టెం మనోహర్,పం దుల రోశయ్య, సచివాలయ కన్వీనర్ చిరంజీవి తది తరులు పాల్గొన్నారు

## ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు జాతీయ ఐక్యతా దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్స్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల గారు మాట్లాడుతూ జాతి కుల మత వర్గ లింగ బేధాలు లేకుండా మనమందరం కలిసి ఉంటే భారతదేశ ప్రగతిని సాధించవచ్చని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పీవో డాక్టర్ డి ప్రవీణ, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ టు పిఓ డాక్టర్ ఎస్. అప్పలనాయుడు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 పిఓ ఎస్.శ్రీను, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎకనామిక్స్ డాక్టర్ ఎం.రమణ ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నౌకాదళంలో మహిళలకు మంచి అవకాశాలు..!: నౌకదళ అధికారి సజీవకుమార్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31: దేశంలో నేవి ద్వారా మహిళలకు మంచి భవిష్యత్ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థి స్థానం నుండే ప్రణాళికతో అడుగులు వేస్తూ సుస్థిరమైన స్థానాన్ని అందిపుచ్చుకోవాలని నౌకాదళ అధికారి సజీవకుమార్ తెలియజేసారు. భీమిలిలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలసి ఆయన సందర్శించి, విద్యార్థినులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మగవారితో సమానంగా మహిళలు కూడా ఉన్నతమైన భవిష్యత్ కోసం ప్రణాళికలు రూపొందించుకుంటూ ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. దానికి తగ్గట్టే ప్రభుత్వాలు కూడా మహిళల సాధికారత కోసం బడ్జెట్లో కేటాయింపులు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా నౌకాదళంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే తప్పకుండా నేవిలో కూడా అద్భుత అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి కస్తూరిభా విద్యార్థినులు అన్ని రంగాల్లో అత్యద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఇప్పటినుండే ప్లాన్ ప్రకారం ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈనెలలో గుంటూరు జిల్లా మేడికోడూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన భీమిలి కస్తూరిభా పాఠశాల టీమ్ కు అభినందనలు తెలియజేసారు. జిసిడిఓ కలీషా బేగం మాట్లాడుతూ విద్యార్థినులకు తగిన ప్రోత్సాహం అందించడంలో ఏపిసి శ్రీనివాసరావు ఎప్పుడు ముందుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ఉత్తమ భవిష్యత్ కోసం సూచనలు ఇచ్చిన నౌకాదళ అధికారి సజీవకుమార్ కి, ఏపీసీ శ్రీనివాసరావుకి మరియు జిసిడిఓ కలీషా బేగంకి హృదయ పూర్వక ధన్యవాదములు అని ప్రిన్సిపాల్ గంగా కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా.



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో గాండ్ల వీధిలో మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రాంరెడ్డి,కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమానికిఎమ్మెల్యే సుధా విచ్చేసి197వ రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా నిర్వహించారుమొదటిగా శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని అనంతరం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ వాలంటరీ ఉద్యోగాలతో మాట్లాడడం జరిగింది అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి అవి లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు, పతి ఇంటికి అందించాలని సంకల్పంతో లబ్ధిదారులను నేరుగా కలుస్తున్నట్టు తెలిపారు ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు వారి అర్హతలను పరిశీలించి వెంటనే అమలు పరచాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయంలో తెలపాలని అవసరమైతే నా దృష్టికి తేవాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో సచివాల స్థాయి అధికారులు, వాలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## బాబుకు బెయిలు.. తెదేపా శ్రేణుల సంబరాలు.



నరసాపురం, అక్టోబర్ 31 (ప్రజాపాలన ప్రతినిధి) :స్కిల్ స్కాం కేసులో అరెస్టయ్యి 52 రోజులపాటు జైల్లో ఉన్న తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు మంగళవారం మధ్యంతర బెయిలు మంజూరు చేయడంతో చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయం వద్ద తెదేపా శ్రేణులు భారీ ఎత్తున పటాసులు, బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా బయలుదేరి శివాలయం సెంటర్ వద్ద మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెయిన్ రోడ్డు మీదుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చివరకు న్యాయమే గెలిచిందని నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదల కావడంతో తెలుగు రాష్ట్రాల ప్రజలతోపాటు పలు దేశాలలోని తెలుగువారు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదని, రోడ్లు అధ్వానంగా మారాయని, రైతులకు వర్షాకాలంలో కూడా సాగునీరు అందించలేని దుస్థితి ఉందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో అప్పులతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతూ ముఖ్యమంత్రి వికృతానందం పొందుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజల అండతో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## బాస్ ఇస్ బ్యాక్ అంటున్న మరుపిళ్ళ సాయి జ్ఞానేశ్వర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 31: స్కిల్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసన్తా అనారోగ్య కారణాలతో బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు.. చంద్రబాబుకు వచ్చే నెల 24వ తేదీ వరకు బెయిల్ ఇవ్వడంతో ఈ సందర్భంగా విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుపిళ్ళ సాయి జ్ఞానేశ్వర్ ఈ రోజు అనగా మంగళవారం 31/10/2023 నా మాట్లాడుతూ అరచేత్తో సూర్యుడు వెలుగును ఆపలేరు అలాగే అక్రమ అరెస్టులతో బాబు గెలిపిన ఆపలేరు ఈ కక్ష్య పూర్వక రాజకీయాలు మన రాష్ట్రానికి దేశానికి కూడా మంచిది కావు న్యాయభద్ధంగా ప్రజల్లో ఉండే పోరాడితే తెలుస్తుంది బలమైన ప్రజలు ఎవరి పక్షంలో నిలబడ్డారు అని రానున్న ఎన్నికలు దగ్గరగానే ఉన్నాయి అవి వచ్చినప్పుడు కచ్చితంగా తెలుస్తుంది అనీ పేర్కొన్నారు

## సీఎం సహాయ నిధి ద్వారా 10 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 31 (ప్రజా పాలన ప్రతినిధి.): ముఖ్యమంత్రి సహా నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా 10,00,000 పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని (చెక్కును) పంపిణీ చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డ్ పెద చెరువులోని టి. గిరిజ కుమారి ఆరోగ్యంతో బాధపడుతూ వైద్యం కొరకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కును) నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో 10,00,000 (పది లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం చెక్కును డా.గోపిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించినఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల అక్టోబర్ 31 ప్రజా పాలన ప్రతినిధిమండ లంలోని పెద్దాపురం, దొడ్డ దేవరపాడు, జయంతి గ్రా మాల్లో “గడపగడపకు –మన ప్రభుత్వం” కార్యక్రమం పూర్తవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వుమంగళవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిం చారుఈకార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని.. జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్క సచివాలయానికి కేటాయించిన గడపగడప కు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షల నిధుల విని యోగంపై ప్రత్యేకంగా చర్చించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలలో మునిగి తేలుతున్న తెదేపా శ్రేణులు



నందిగామ అక్టోబర్ 31 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఆరోగ్య కారణాల రీత్యా నెల రోజులపాటు బెయిల్ మంజూరు కావడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సంబరాలు పురవీధుల్లో మి న్నం టాయి బైక్ ర్యాలీలతో వందల మంది తెదేపా శ్రేణులు సంబరాలు చేసుకున్నారు గాంధీ సెంటర్, మెయిన్ సెంటర్, పాత బస్టాండు, సీఎం రోడ్ రైతుపేట పార్టీ కా ర్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బా ణాసం చా కాల్చి సంబరాలలో పాల్గొన్నారు




## ధనుష్, శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్ పై లేటెస్ట్ అప్డేట్.!



మన టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల కాస్త గ్యాప్ ఎక్కువ తీసుకున్నా ఆ గ్యాప్ కి తగ్గట్టుగా కొన్నాళ్ళు గుర్తుండే మంచి సినిమా తోనే వస్తారని తెలిసిందే. మరి అలా ఇప్పుడు కోలీవుడ్ నటుడు ధనుష్ తో ఓ భారీ పాన్ ఇండియా సినిమా చేయనున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఎప్పుడో అనౌన్స్ అయినప్పటికీ ఇంకా షూటింగ్ అయితే మొదలు కాలేదు. ఇక ఎట్టకేలకు మేకర్స్ అయితే ఈ సినిమాని మొదలు పెట్టడానికి ముహూర్తం ఫిక్స్ చేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దీని ప్రకారం అయితే సినిమా వచ్చే కొత్త ఏడాది జనవరిలో ముంబై తదితర ప్రాంతాల్లో స్టార్ట్ చేయనున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అని తెలుస్తోంది అలాగే తెలుగు తమిళ్ హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

## ఇంట్రెస్టింగ్ రన్ టైం తో రాబోతున్న "కీడా కోలా"

ప్రస్తుతం మన టాలీవుడ్ నుంచి రాబోతున్న మంచి ఇంట్రెస్టింగ్ అండ్ అవైటెడ్ చిత్రాల్లో దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన క్రైమ్ కామెడీ థ్రిల్లర్ చిత్రం "కీడా కోలా" కూడా ఒకటి. మరి ఈ చిత్రానికి పైడ్ ప్రీమియర్ స్టార్ట్ చేస్తే దానికి అదిరిపోయే రెస్పాన్స్ రాగా ఈ చిత్రం పట్ల ఆడియెన్స్ ఎంత ఆసక్తి గా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి అయితే మేకర్స్ ఒక పర్ఫెక్ట్ రన్ టైం ని లాక్ చేసుకున్నట్లు గా తెలుస్తోంది. దీనితో అయితే ఈ చిత్రం కేవలం 2 గంటల రన్ టైం మాత్రమే ఉంటుంది అని కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ తరహా చిత్రాలకి ఇదొక పర్ఫెక్ట్ రన్ టైం అనే చెప్పాలి. ఎక్కడా ల్యాగ్ లాంటివి అనిపించకుండా ఉండాలి అంటే ఈ మాత్రం చాలని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో చైతన్య రావు, హాస్య బ్రహ్మ బ్రహ్మానందం తదితరులు నటించగా వివేక్ సాగర్ సంగీతం అందించారు అలాగే ఈ నవంబర్ 3న సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.






## 'యానిమల్'కి రెండు ఇంటర్వెల్స్ వేస్తారా?



రణబీర్ కపూర్ కథానాయకుడిగా సందీప్ వంగా రూపొందిస్తున్న యానిమల్ సుదీర్ఘ నిడివితో రెండు ఇంటర్వెల్స్ తో థియేటర్లలో ఆడనుందా? అంటే అవుననే గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి హిందీ సినిమా చరిత్రలో రెండు ఇంటర్వెల్స్ తో సినిమాలు రావడం అన్నది గత చరిత్ర. కొన్ని దశాబ్ధాల క్రితం ఇలా ప్లాన్ చేసేవారు. దర్శకులు సుదీర్ఘ నిడివితో సినిమాలు తీయడంతో రెండు ఇంటర్వెల్స్ అవసరం పడేవి. కానీ ఇటీవలి కాలంలో ఏ సినిమా నిడివి అయినా 2గం.ల 40 నిమిషాలు లేదా 3 గం.ల లోపు మాత్రమే. అందువల్ల రెండు ఇంటర్వెల్స్ అవసరం పడే సందర్భాలు ఎదురు కాలేదు. కానీ ఇప్పుడు సందీప్ వంగా యానిమల్ కి 3గం.ల 18 నిమిషాల నిడివి వచ్చిందని దీని నుంచి ఏదీ కట్ చేయలేని పరిస్థితి ఉందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా టీజర్ కి గొప్ప రెస్పాన్స్ వచ్చింది. మరోసారి అర్జున్ రెడ్డి తరహాలోనే గ్రిప్పింగ్ కంటెంట్ తో సందీప్ వంగా మ్యాజిక్ చేయబోతున్నాడని టీజర్ గ్లింప్స్ వెల్లడించింది. రణబీర్ కపూర్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ చిత్రంగా యానిమల్ నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రన్ టైమ్ లాక్ అయిందని, అయితే నిడివి తగ్గించేందుకు సందీప్ వంగా ససేమిరా అంటున్నారని తెలిసింది. అతడికి రణబీర్ మద్ధతు లభించడంతో టీసిరీస్ అధినేతలు ఏమీ చేయలేని పరిస్థితి. ఇక రెండు ఇంటర్వెల్స్ తో యానిమల్ సినిమాని వేయడమే మిగిలిన అప్షన్. అమీర్ ఖాన్ లగాన్, సల్మాన్ ఖాన్ హమ్ ఆప్కే హై కౌన్ సుదీర్ఘ రన్‌టైమ్ కలిగి ఉండడంతో రెండు విరామాలు ఉన్నాయి. యానిమల్ దాదాపు 200 నిమిషాల పాటు కూర్చోబెట్టగల గ్రిప్పింగ్ కథనంతో తెరకెక్కింది. అంత సేపు ఆడియెన్ ని కూర్చోబెట్టాలంటే మధ్యలో రెండు ఇంటర్వెల్స్ అవసరం అని చెబుతున్నారు. అయితే ఇప్పటివరకూ చిత్రబృందం నుంచి దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. ప్రస్తుతానికి సందీప్ రెడ్డి, రణబీర్ కపూర్‌లపై చాలా ఆశలు ఉన్నాయి. మరి దర్శకుడు 'అర్జున్‌రెడ్డి' ఫీట్‌ని రిపీట్ చేస్తాడా లేక అంతకన్నా పెద్ద రేంజు అని నిరూపిస్తాడా అనేది వేచి చూడాలి. బాలీవుడ్ లో రెండు ఇంటర్వెల్స్: భారతీయ సినిమా షోమ్యాన్ రాజ్ కపూర్ నటించిన రెండు అత్యంత పాపులర్ చిత్రాలైన సంగం-మేరా నామ్ జోకర్ కల్ట్ క్లాసిక్‌లుగా అలరించాయి. హాలీవుడ్ క్లాసిక్, గాన్ విత్ ది విండ్ నుండి ప్రేరణ పొంది రూపొందించిన 'సంగం'లో రాజ్ కపూర్, వైజంతిమాల, రాజేంద్ర కుమార్ ప్రధాన పాత్రల్లో నటించారు. కథ, ట్రయాంగిల్ ప్రేమ, ఇద్దరు ప్రాణ స్నేహితులు, సుందర్ (కపూర్) మరియు గోపాల్ (కుమార్), అదే అమ్మాయి రాధతో ప్రేమలో పడతారు, ఈ పాత్రను వైజంతిమాల పోషించింది. 1964లో విడుదలైన సంగం 3 గంటల 58 నిమిషాల నిడివితో రెండు విరామాలను కలిగి ఉన్న మొట్టమొదటి హిందీ చిత్రంగా నిలిచింది. నిడివి ఉన్నప్పటికీ, సినిమా విడుదల సమయంలో బాక్సాఫీస్ వద్ద హిట్‌గా నిలిచింది రాజ్ కపూర్ మరొక కళాఖండం మేరా నామ్ జోకర్ .. సంగం విడుదలైన ఆరు సంవత్సరాల తర్వాత 1970లో విడుదలైంది. సంగం రెండు ఇంటర్వెల్‌లతో తొలి హిందీ చిత్రం కాగా, మేరా నామ్ జోకర్ కూడా అదే బాటలో రెండు ఇంటర్వెల్స్ తో విడుదలైంది. వాస్తవానికి, మేరా నామ్ జోకర్ 4 గంటల 15 నిమిషాల రన్‌టైమ్‌ను కలిగి ఉంది. కానీ సంగం మాదిరిగా కాకుండా, మేరా నామ్ జోకర్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ ఫ్లాప్ అయింది. ఆ సమయంలో విమర్శకులను ఈ చిత్రం ఆకట్టుకోలేకపోయింది. మేరా నామ్ జోకర్ ఒక సర్కస్ ప్రదర్శకుడి జీవితం ఆధారంగా రూపొందించిన చిత్రం. కపూర్ తన స్వంత బాధలను భరించి ప్రేక్షకులను నవ్వించే పాత్రను పోషించాడు. ఈ చిత్రం జీనా యహాన్ మర్నా యహాన్ అనే పాటతో ప్రారంభమవుతుంది. దీనిలో రాజ్ కపూర్ తన జీవితాన్ని తీర్చిదిద్దిన ముగ్గురు మహిళలను సర్కస్‌లో తన చివరి ప్రదర్శనను చూడటానికి ఆహ్వానిస్తాడు. ఆ తర్వాత అతడు ప్రేక్షకులను తన జీవితంలోని వివిధ దశలలో ఎలా ప్రేమలో పడ్డాడో ఫ్లాష్‌బ్యాక్‌లోకి తీసుకువెళతాడు.

## సినిమాలు వదిలేస్తున్నా.. ప్రేమమ్ దర్శకుడి ఆవేదన!



మలయాళ క్లాసిక్స్‌లో 'ప్రేమమ్' ఒకటి. ఈ చిత్రం కమర్షియల్‌గాను బ్లాక్ బస్టర్ అయింది. ఆ తర్వాత తెలుగులోను ప్రేమమ్ పేరుతోనే రీమేక్ అయి ఘనవిజయం సాధించింది. నాగచైతన్య ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు. ప్రేమమ్ దర్శకుడు ఆల్ఫోన్స్ కి అప్పటికే మంచి పేరొచ్చింది. ఆల్ఫోన్స్ పుత్రేన్ 2015లో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవల మరో రెండు చిత్రాలకు దర్శకత్వం వహించిన తర్వాత అతడు సోషల్ మీడియాలో రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపరిచాడు. కానీ ఆ పోస్ట్ ని ఆ తర్వాత తొలగించాడు. ఆల్ఫోన్స్ పుత్రన్ తన ఇన్‌స్టాలో ఇలా రాసారు. "నేను నా సినీ కెరీర్‌ను ఆపివేస్తున్నాను. నేను ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌ని కలిగి ఉన్నాను. ఇది నిన్న నేను స్వయంగా కనుగొన్నాను. మరెవరికీ భారం కాకూడదనుకుంటున్నాను" అని ఆవేదనగా రాసాడు నాకు సినిమా నుంచి తప్పుకోవడం ఇష్టం లేదు.. కానీ వేరే ఆప్షన్ లేదు. నేను నిలబెట్టుకోలేని వాగ్దానాలు చేయడం నాకు ఇష్టం లేదు అని అన్నాడు. ఆరోగ్యం బలహీనత జీవితంలో అనూహ్యంగా ఇంటర్వెల్ పంచ్ వంటి ట్విస్ట్‌ను తెస్తుంది... అని రాసాడు. నేను ఓటీటీకి పరిమితమవుతాను. పాటలు, చిన్న వీడియోలు, షార్ట్ ఫిల్మ్‌లు చేస్తాను అని తెలిపాడు. అయితే ఈ పోస్ట్ ని సోషల్ మీడియాల నుంచి అతడు తొలగించడం హాట్ టాపిక్ గా మారింది. అయితే అతడు తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ గోల్డ్ తీవ్రంగా నిరాశపరచడంతోనే అతడు ఇలా కలతకు గురయ్యాడని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు. నయనతార, పృథ్వీరాజ్ సుకుమార్‌లతో అల్ఫోన్స్ పుత్రన్ తెరకెక్కించిన 'గోల్డ్' ప్రేక్షకులను అలరించలేకపోయింది. ఆ తర్వాత నటీనటులు శాండీ - సహానా సర్వేష్‌లతో కలిసి 'గిఫ్ట్' చిత్రాన్ని ప్రకటించాడు. ఆల్ఫోన్స్ గతంలో మలయాళ చిత్రం 'నేరమ్'కి దర్శకత్వం వహించారు. తదుపరి అతడి ప్రయాణం ఎలా సాగనుందో వేచి చూడాలి.

## ప్రభాస్ సినిమాలో జూనియర్ ఆర్టిస్ గా నితిన్




యువ హీరో నితిన్ భీష్మ సినిమా తరువాత మళ్ళీ సక్సెస్ చూడలేదు. చెక్, రంగ్ దే, మాస్ట్రో, మాచెర్ల నియోజకవర్గం.. ఇలా వరుసగా విభిన్నమైన సినిమాలు చేసినప్పటికీ దారుణంగా డిజాస్టర్ అయ్యాయి. ప్రస్తుతం నితిన్ ఎక్స్‌ట్రా - ఆర్డినరీ మ్యాన్‌తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకొని మళ్ళీ ఫామ్ లోకి రావాలని అనుకుంటున్నాడు. ఇక ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లతో బాగానే హడావిడి చేశారు ఇక రీసెంట్ గా ఒక టీజర్ ను విడుదల చేశారు. నితిన్ సినిమా షూటింగ్‌లలో జూనియర్ ఆర్టిస్ట్‌లో కనిపించనున్నాడు. అలాగే భారీ యాక్షన్‌ను ప్రదర్శించడం, ఇది అతని పాత్ర గురించి చమత్కారాన్ని పెంచుతుంది. యాక్షన్ పార్ట్ స్టైలిష్ గా ఉంది. హారిస్ జయరాజ్ సంగీతం ఆకట్టుకుంది. బాహుబలి-2లోని దండాలయ్య పాటలో కనిపించిన జూనియర్ ఆర్టిస్ట్‌గా నితిన్ తనను తాను హైలెట్ చేసుకున్నారు. ఇది కాస్త కామెడీగా హైలెట్ అయ్యింది. టీజర్‌లో శ్రీ లీలతో కథానాయకుడు లవ్ ట్రాక్, ఇక రావు రమేష్‌తో రెగ్యులర్ గా ఉండే తండ్రీకొడుకుల సమస్యలు కూడా ఉన్నాయి. నితిన్ లుక్ చాలా స్టైలిష్ గా ఉంది. అయితే అంత స్టైలిష్ గా ఉన్న హీరో జూనియర్ ఆర్టిస్ట్ గా పరిచయం చేసుకోవడం అంతగా కనెక్ట్ కావడం లేదు అనే కామెంట్స్ కూడా వస్తున్నాయి. కానీ దర్శకుడు ఈ ఫార్ములా తోనే కామెడీ ఎంటర్టైన్మెంట్ ను అందించే దిశగా సినిమాను రూపొందిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి వక్కంతం వంశీ దర్శకత్వం వహించారు. నితిన్ కు మాత్రమే కాకుండా దర్శకుడికి కూడా ఈ సినిమా సక్సెస్ అవ్వడం చాలా ముఖ్యం. ఎందుకంటే కిక్, రేసు గుర్రం లాంటి సక్సెస్ఫుల్ సినిమాలలో రైటర్ గా భాగమైన వంశీ మొదట దర్శకుడిగా చేసిన నా పేరు సూర్య సినిమాతో డిజాస్టర్ అందుకున్నాడు. ఇక ఈ సినిమాతో సక్సెస్ అందుకొని అతను మరో రేంజ్ కు వెళ్లాలని అనుకుంటున్నాడు. డిసెంబర్ 8న థియేటర్లలో నాన్ స్టాప్ వినోదాన్ని అందిస్తామని మేకర్స్ హామీ ఇచ్చారు. ఇక ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. మరి ఈ సినిమా అంచనాలను అందుకుంటుందో లేదో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.